

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 16 | జూలై | 2025 | పేజీలు : 21




# నిరీక్షణకు తెర

- రేషన్ కార్డులొస్తున్నాయ్
- ఉమ్మడి జిల్లాలో 79,917 కొత్త రేషన్ కార్డులు
- పంపిణీ ప్రక్రియ షురూ
- ఏడేళ్ల నిరీక్షణకు ఎట్టకేలకు తెర
- అర్హులకు చేకూరనున్న సంక్షేమ పథకాల లబ్ది
- ప్రభుత్వ నిర్ణయం పై పేద ప్రజల్లో ఆనందం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 15, మేజర్ న్యూస్...

పేద ప్రజల నిరీక్షణకు ఎట్టకేలకు తెర పడింది. కొత్త రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధమైంది. ఉమ్మడి జిల్లాలో పంపిణీ ప్రక్రియ కు శ్రీకా రం చుట్టుతున్నారు. బుధవారం జనగామ జిల్లా జఫర్ ఘడ్ లో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. ఉమ్మడి జిల్లాలో 79, 917 కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగా వాటిని పంపిణీ చేయనున్నారు. ఉమ్మడి జిల్లాలో 2,305 రేషన్ షాపుల నుంచి 79,917 కొత్త రేషన్ కార్డులు పంపిణీ కి అధికార యంత్రాంగం సిద్ధం అయింది. అయితే ఈ నెల 14 న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో కార్డుల పంపిణి ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లాల్లో అర్హులైన పేదలకు రేషన్ కార్డులు మిగతా 2లో..

## వర్షాల కోసం గణపురం రైతుల కప్పతల్లి ఆటలు

పుర వీధుల్లో ఊరేగింపు వర్షాలు కురవాలని

వరుణ దేవుడిని వేడుకున్న రైతులు



గణపురం జులై 15 మేజర్ న్యూస్ సూర్య: జూలై మాసం కొనసాగుతున్నా వర్షాలు పడక నిరాశతో ఉన్న గణప సముద్రం సరస్సు అయకట్టు రైతులు మంగళవారం కప్పతల్లి ఆటలు ఆడారు. మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి దేవాలయం నుండి సీతా, లక్ష్మణ సమేత పట్టాభిరాముడిని ఊరేగింపుతో మిగతా 2లో..



## రక్షణలేని గురుకులాలు

పారిపోతున్న విద్యార్థులు

దామెర, జూలై 15, మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రం సమీపంలోని ఒగ్లా పూర్ గ్రామ శివారులో గల ఎస్ బి ఐ టి కాంప్లెక్స్ లో ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల నుండి పదిమంది విద్యార్థులు గోడదూకి మిగతా 2లో..

2లో



## డాక్టర్ ప్రత్యూష ఆత్మహత్య కేసులో నిందితుల అరెస్టు

## ఏసీబీ దాడులు

2లో..



## వర్షాల కోసం గణపురం రైతుల కప్పతల్లి ఆటలు

మొదటి పేజీ తరువాయి..

కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం గ్రామ దేవతల పూజలు నిర్వహించి పురవీధుల గుండా కొనసాగిన కప్పతల్లి ఆట పోచమ్మ తల్లి దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా పడాలని రైతులు వరుణ దేవుణ్ణి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## ఏసీబీ దాడులు

హనుమకొండ, జులై 15, మేజర్ న్యూస్ సూర్య: న్యూ శాయంపేటలో మంగళవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ లో మాజీ ఇంజనీర్ మురళీధర్ పై ఏసీబీ రైడ్ జరిగిన విషయం తెలిసిందే. మురళీధర కు సంబంధించిన కుటుంబ సభ్యులు న్యూ శాయంపేటలో నిర్మిస్తున్న అపార్ట్మెంట్ కార్యాలయంలో ఏసీబీ డిఎస్పి సాంబయ్య ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించినట్లు తెలిసింది.

## రక్షణలేని గురుకులాలు

దామెర, జూలై 15, మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రం సమీపంలోని ఒగ్లా పూర్ గ్రామ శివారులో గల ఎస్ బి ఐ టి కాంప్లెక్స్ లో ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల నుండి పదిమంది విద్యార్థులు గోడదూకి సమీపంలో ఉన్న కెనాల్ వరకు నడుచుకుంటూ వెళ్లారు. ఎదురుగా వస్తున్న ఆటోను ఆపి తొమ్మిది మంది విద్యార్థులు హనుమకొండ వైపు వెళ్ళగా ఒక విద్యార్థి ఆటో అందుకోలేక నడుచుకుంటూ ఒగ్లా పూర్ బస్టాండ్ వైపు రాగా స్థానికులు ఆ విద్యార్థిని గమనించి వివరాలు అడగగా ఏడుస్తూ మాది పులిగిల్ల గ్రామం నడికుడ మండలం ఎక్స్ ఎంపీటీసీ కుమారుడు 5వ తరగతి చదువుతున్న శ్రావిక్ గా తెలుస్తోంది. ఒగ్లాపూర్ కి సంబంధించిన ఎలక్ట్రీషన్ ప్రభాకర్ విద్యార్థి తండ్రి తో మాట్లాడి స్కూల్లో దింపినట్లుగా తెలపడం జరిగింది. ఇంతటి బాధ్యతరాహిత్యానికి ఎవరు కారణమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆటోలో వెళ్లిన 9 మంది విద్యార్థులు ప్రస్తుతం ఎక్కడ ఉన్నారో విషయమనేది వివరాలు పూర్తిగా తెలియనప్పటికీ, ఎలక్ట్రీషన్ తెలిపిన వివరాల ప్రకారం బయటకు వెళ్లిన విద్యార్థులు కౌంటింగ్ లో ఉన్నట్లుగా తెలిపారు.

## అభిమానికి బాలకిషోర్ రెడ్డి చిరు కానుక



గీసుగొండ జులై 15 మేజర్ న్యూస్ (సూర్య): నందనాయక్ పాత తండా లోని అల్లం బాలకిశోర్ రెడ్డి వీరాభిమాని అభిమాని సింహా ద్రి నాయక్ జన్మదినం సంద ర్భంగా అల్లం బాలకిషోర్ రెడ్డి చిరు కానుకతో పాటు రూ.10వేలు ఆర్థిక సహాయం పంపగా కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి సింహాద్రి కి అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నిరీక్షణకు తెర...

మొదటి పేజీ తరువాయి..

అందించే దిశగా అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. మీసేవ, ప్రజా పాలన కేంద్రాల్లో స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయి లో విచారించిన అధికారులు అర్హులైన వారి వివరాలను ఎప్పటికప్పుడు అన్ లైన్ లో ఆమోదించారు. దీంతో తమకు రేషన్ కార్డులు ఎప్పుడెప్పుడు వస్తాయా అనే గంపెడాశతో ఎదురు చూస్తున్న పేద ప్రజల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. కొత్త రేషన్ కార్డుల జారీకి రంగం సిద్ధం కావడంతో నూతన కార్డుదారులకు సన్న బియ్యంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది చేకూరనుండటంతో ప్రభుత్వ నిర్ణయం పై నూతన కార్డుదారుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది.

### ఏడేళ్ల నిరీక్షణకు...

కొత్త రేషన కార్డుల జారీ ప్రక్రియ ఏడేళ్లుగా నిలిచి పోయింది. దీంతో కార్డులో మార్పులు, చేర్పులకు సైతం అవకాశం లేకుండా పోయింది. అయితే ప్రభుత్వం అందించే పథకాలన్నింటికి రేషన్ కార్డునే ప్రామాణికంగా తీసుకోవడంతో కార్డులు లేక వాటి లబ్దికి దూరమయ్యారు. రేషన్ బియ్యం పొందలేకపోయారు. దీంతో కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం ఎప్పుడు జారీ చేస్తుందా అనే గంపెడాశతో ఎదురు చూస్తునే ఉన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన అనంతరం రేషన్ కార్డుల జారీకి రంగం సిద్ధం చేసింది. దీంతో వారి నిరీక్షణకు తెరపడింది. తద్వారా ప్రభుత్వం పంపిణి చేస్తున్న సన్న బియ్యంతో పాటు మహాలక్ష్మి పథకం కింద అందించే



రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాల ప్రయోజనాలకు సైతం అందుకోనున్నారు. వీటితో పాటు ప్రధానంగా ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు పొందే అవకాశం ఉంది. దీంతో తమకు కార్డులు వస్తున్నాయని తెలియడంతో లబ్దిదారులో ఆనందాన్ని రెట్టింపు చేసింది.

## డాక్టర్ ప్రత్యూష ఆత్మహత్య కేసులో నిందితుల అరెస్టు

హసన్పర్తి, జులై 15, మేజర్ న్యూస్ (సూర్య). డాక్టర్ ప్రత్యూష ఆత్మహత్య కేసులో ఆత్మహత్యకు కారకులైన వారిపై కేసు నమోదు, చేసి అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం హసన్పర్తి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. హసన్పర్తి కాకతీయ వెంటేజిలో నివాసం ఉంటున్న డాక్టర్ అల్లాడి సృజన్ కార్డియాలజిస్ట్. డాక్టర్ ప్రత్యూష డెంటిస్ట్. డాక్టర్ సృజన్ కొంతకాలంగా ఇంస్టా రీల్స్ చేస్తున్న బానోతు శృతి తో పరిచయం ఏర్పడింది. వీరిద్దరి విషయం తెలుసుకున్న సృజన్ భార్య ప్రత్యూష తన భర్తను నిలదీసింది. ఈ విషయాన్ని తన అత్తామామలైన అల్లాడి మధుసూదన్, అల్లాడి పుణ్యవతి లకు తెలియజేసింది. అత్తమామలు పట్టించుకోకపోవడంతో మనోవేదనకు గురి అయింది. నీకు విడాకులు ఇస్తాను తప్ప ఆమెను మాత్రం వదులుకోను అని సృజన్ తెగేసి చెప్పాడు. దీంతో మన స్థాపానికి గురైన ప్రత్యూష తన ఇంటిలో సోమవారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.



ప్రత్యూష తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ప్రత్యూష ఆత్మహత్యకు కారకులైన అల్లాడి సృజన్, అల్లాడి మధుసూదన్, అల్లాడి పుణ్యవతి, బానోతు శృతిలపై కేసు నమోదు చేసి, నిందితులను అరెస్టు చేసి, రిమాండ్కు పంపినట్లు ఏసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వట్టే చేరాలు, ఎస్సై దేవేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి నూతన అధ్యక్షుడిని కలిసిన అరూరి రమేష్



వర్ధన్నపేట జూలై 15 (మేజర్ న్యూస్ సూర్య) : వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మంగళవారం తెలంగాణ బిజేపి రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రాంచంద్రా రావును మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే ఆం దించి పట్టు శాలువతో ఘనంగా సన్మానించారు. ఘట్కేసర్లో బిజేపీ ఆశ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలిపారు.

## భర్తకు విషమిచ్చి చంపిన భార్య




వర్ధన్నపేట జూలై 15 (మేజర్ న్యూస్ సూర్య): భర్తకు భార్య కూల్ డ్రింక్లో విషం కలిపి ఇచ్చి చంపిన సంఘటన వర్ధన్నపేట పట్టణ పరిధిలోని భావాని కుంట తండాలో చోటు చేసుకుంది. వర్ధన్నపేట ఎస్ఐ చందర్ కథనం ప్రకారం వర్ధన్నపేట పట్టణ పరిధిలోని బావానికుంట తండాకు చెందిన జాటోతు బాలజీ(44) వ్యవసాయం, కూలీ పనులు చేసుకుంటు జీవిస్తున్నారు. ఈ నెల 8న దాటుడు పండుగా సందర్భంగా కుటుంబ సమేతంగా పండుగాను ఘనంగా నిర్వహించుకున్నారు. సాయంత్రం బాలాజీ చికెను తీసుకువచ్చి బార్యకు ఇచ్చి వండమని చెప్పి మందు తగాడానికి వెళ్లి వస్తానని చెప్పగా భార్య జాటోతు కాంతి ఇంట్లో నుండి కూల్డ్రింక్లో క్రిమిసంహారక మందు కలిపి ఇవ్వగా బాలజీ తాగిన కొద్ది సేపట్లోనే గొంతులో నోప్పి వస్తుందని చేప్పడంతో భర్తను వదిలిపెట్టి తన భావ అయిన వంకుడోతు దస్త ఇంటికి వెళ్లి అక్కడే ఉంది. బాలజీ ఇంటికి ఇరుగు పోరుగున ఉన్నవారు బాలజీని మొదటగా వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మేరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. పరిస్థితి విషమించడంతో ఈ నెల 13న హన్మకొండలోని ఓ ప్రైవేట్ అసుపత్రికి తరలించగా ఈనెల 15న ఉదయం మృతి చెందాడు. గతంలో భార్య భర్తలకు తరుచు గోడవలు జరుగుతుండడంతో మనస్సులో పెట్టుకొని జాటోతు కాంతి తన బావ వాంకుడోతు దము పోత్సహంతో కూల్ డ్రింక్లో క్రిమిసంహారక మందు తాగించడం వలననే జాటోతు బాలజీ మరణించడాని మృతుని తండ్రి జాటోతు హరిచందరు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ పిర్యాదు మేరకు వర్ధన్నపేట ఎస్ఐ చందర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతినికి ఒక కుమార్తె స్వపు, కుమారుడు ప్రవీణ్ ఉన్నారు. కుమార్తె స్వప్న వివాహం అయింది.

# వర్షాలు కురవాలని బొడ్రాయికి జలాభిషేకం





## అధిక సంఖ్యలో పాల్గొన్న కాట్రపల్లి గ్రామ మహిళలు

రాయపర్తి జూలై 15 మేజర్ న్యూస్ సూర్య : వ్యవసాయానికి సాగునీరు లేకపోవడం.. సకాలంలో వర్షాలు కురువకపోవడంతో రైతు కూలీలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మంగళవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున నీళ్ల బిందెలతో బొడ్రాయి, కట్ట మైసమ్మ, దుర్గమ్మ, ముత్యాలమ్మ ఆలయాలలో విగ్రహాలకు పసుపు కుంకుమలతో పాటు జలాభిషేకం చేశారు. అనంతరం బొడ్రాయి ఆవరణలో మహిళలు వర్షాలు పడాలని వేడుకుంటూ ఉయ్యాల పాటలు పాడుతూ వరుణ దేవుడు కనికరించి వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామాలలో పంటలు బాగా పండి సుఖసంతోషాలతో ఉండాలని గ్రామ దేవతలకు మొక్కులు సమర్పించుకున్నారు. గ్రామంలో వ్యవసాయంపైనే ఆధారపడి అనేక కుటుంబాలు జీవనాన్ని కొనసాగిస్తున్నాయని సాగునీరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని మహిళలు తెలిపారు. సకాలంలో వర్షాలు కురిస్తే సిరులు పండుతాయి లేకుంటే అన్నదాత బతుకులు అగమ్య గోచరంగ తయారవుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామదేవతలు కనికరించి వర్షాలు సమృద్ధిగా కురవాలని వేడుకున్నట్లు తెలిపారు.

# నేటి బ్యాండ్,వాయిద్య కళాకారుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

### సంగెం మండల అధ్యక్షులు పోడేటి టైలర్ రాజు



గీసుగొండ జులై 15 మేజర్ న్యూస్ (సూర్య) : హనుమకొండ సిటిజన్ ఫంక్షన్ హాల్ లస్కర్ బజార్ లో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గుమ్మడి రాజు నాగరాజు ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ రాష్ట్ర బ్యాండ్ మేళా, వాయిద్య కళాకారుల సదస్సును జయప్రదం చేయాలని సంగెం మండల అధ్యక్షులు,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోడేటి టైలర్ రాజు ఒక ప్రకటనలో కోరారు. జిల్లా,మండలంలోని బ్యాండ్ వాయిద్య కళాకారులు,సబ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,సాంస్కృతి మండలి చైర్మన్ వి.వెన్నెల,రాష్ట్ర వృత్తి సంఘాల కన్వీనర్ ఎం.వి.రమణ హాజరవుతారని తెలిపారు.

# ఆపదలో అండగా ఫోటోగ్రాఫర్‌కు భరోసాగా రఘోత్తం రెడ్డి



రేగొండ, జులై 15, మేజర్ న్యూస్ (సూర్య) : ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన జిల్లా అధ్యక్షుడు బండ రఘోత్తం రెడ్డి మంగళవారం మరోసారి తన సహృదయతను చాటుకున్నారు. రేగొండ మండలం కొడవటంచ గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ సింగరి కిరణ్ ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడి కాలు ఫ్యాక్చర్ కావడంతో శస్త్రచికిత్సకు బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రఘోత్తం రెడ్డి, కిరణ్ను ఆయన నివాసానికి స్వయంగా వెళ్లి పరామర్శించి, ఆపదలో నీవే కాదు, మేము ఉన్నాం అంటూ భరోసా కల్పించారు. అనంతరం అతనికి రూ. 5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు ఫోటోగ్రాఫర్ సంఘం నేతలు జంబుల రఘు మండల అధ్యక్షుడు, ఎల్దండి రాకేష్ జిల్లా కోశాధికారి, దాసారపు సదానందం టేకుమట్ల మండల అధ్యక్షుడు, గుగులోతు రాజేందర్ నాయక్ ప్రధాన కార్యదర్శి, బండి కమలాకర్ కోశాధికారి, మోరే మొగిలి, మల్లె బోయిన స్వామి, సింగరి సతీష్, సామల సురేందర్ రెడ్డి, కోల రాజు, చుక్క ప్రశాంత్, పబ్బ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభల్లో పైళ్ల శాంతి కుమార్‌కు కీలక పదవి



రేగొండ, జులై 15, మేజర్ న్యూస్ (సూర్య) : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐదవ మహాసభలు రేగొండ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించబడగా ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరు అయినా విషయం విధితమే. అయితే ఈ మహాసభలో జిల్లాకు కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఉమ్మడి రేగొండ మండలంలోని చిన్న కోడేపాక గ్రామానికి చెందిన పైళ్ల శాంతి కుమార్ జిల్లా సహాయ కార్యదర్శిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం కోసం, పేద ప్రజల హక్కుల కోసం అహర్నిశలు పోరాటం చేస్తాను అని హామీ ఇచ్చారు.

# ఏటూరు నాగారం మండల నుంచి చెలపాక గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి డివైఎఫ్ఐ

### డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కర్నె లాజర్



ఏటూరు నాగారం జులై 15 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చల్పాక గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షులు కర్నె లాజర్ మాట్లాడుతూ గతంలో ఎటునగరం మండల కేంద్రం నుంచి చల్పాక గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేవారు ఈ మధ్యకాలంలో బస్సు సౌకర్యం లేక గ్రామ ప్రజలు నిత్యవసర సరుకులు గాని మండల కేంద్రానికి మరియు ఆఫీసుకు సంబంధించిన అవసరాల కోసం రాలేని పరిస్థితిలో ఉన్నారు ఆయా ప్రజలకు ప్రైవేటు వాహనాలు కూడా లేని పరిస్థితి ఉంది ప్రభుత్వ అధికారుల స్పందించి చల్పక గ్రామం నుంచి ఏటూరునాగారం మండలం కేంద్రానికి బస్సు కల్పించాలని పేద మధ్యతరగతి ప్రజలకు న్యాయం జరిపించాలని వారి డిమాండ్ చేశారు లేని పక్షంలో భారత ప్రజాతంత్ర విద్యన సమైక్య యువజన సమైక్య (డివైఎఫ్ఐ ) మరియు ప్రజలు అంతా ఏకమై భవిష్యత్తులో పెద్ద ఎత్తున అందువలన పోరాటాలు ఇస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు.



# గొట్టికోయగూడెంలో వైద్య శిబిరాలు

కన్నాయిగూడెం, జులై 15(మేజర్ న్యూస్ సూర్య): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కన్నాయిగూడెం వైద్యాధికారి డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో ఫీల్ సిబ్బంది తో కలిసి ఉపకేంద్రం సర్వాయి పరిధిలోని గుత్తికోయగూడెం పాలాయిగూడెం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించబడింది.ఈ శిబిరంలో జ్వరంతో బాధపడుతున్న రోగులను పరిశీలించి, మలేరియా ఆర్డీటీ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేసారు.అంతేగాక, దోమ కాట్ల నివారణ మరియు లార్వా నియంత్రణ చర్యల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా ఇంటింటి సర్వే కూడా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఒక ప్రసూతి తర్వాతి ( పీఎన్సీ) కేసును గుర్తించి, ఆమెకు బిడ్డకు తినిపించాల్సిన తల్లిపాలు ప్రాముఖ్యత, సక్రమంగా పిల్లలను పెంచే విధానాలు మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారితో పాటు హెల్త్ ఎడ్యుకేటర్ సుజాత, ఆస్పిరేషనల్ బ్లాక్ కోఆర్డినేటర్ రవీష్, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఏఎన్ఎంలు మరియు ఆశావర్కర్లు పాల్గొన్నారు.



# నూతన కలెక్టరేట్ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయండి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూలై 15, మేజర్ న్యూస్ సూర్య: నూతన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాల నిర్మాణ పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.మంగళవారం వరంగల్ లోని పాత ఆజంజాహి మిల్స్ గ్రౌండ్ లో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ భవన సముదాయాలను సందర్శించి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న కలెక్టరేట్ కార్యాలయాల సముదాయాలలో మూడు అంతస్తుల నిర్మాణాలను, కలెక్టర్ క్వార్టర్స్, అడిషనల్ కలెక్టర్ క్వార్టర్స్ మొదటి, రెండవ అంతస్తులలోడిజైన్ ప్రకారం



పనులు జరుగుతున్నాయా లేదా అని పరిశీలించారు స్ట్రక్చరల్ పనులు పూర్తయినందున ఫీనిషింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. అవసరమైన సిబ్బందిని వనరులను వినియోగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రోడ్లు, కాంపౌండ్ వాల్, పైప్ లైన్ తదితర నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా రోడ్ల భవన అధికారి



రాజేందర్, డి ఈ శ్రీధర్ నిర్మాణ సంస్థ జనరల్ మేనేజర్ సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### సీసీఎల్ ఏ కమిషనర్ లోకేష్ కుమార్

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 15, మేజర్ న్యూస్ సూర్య: రెవెన్యూ సదస్సు ల్లో వచ్చిన దరఖాస్తు లను త్వరగా పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్ ( రెవెన్యూ )లతో సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తు ల పురోగతి పైన సమీక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తు లకు సంబందించిన క్షేత్ర స్థాయి విచారణ త్వరగా పూర్తి చేయాలన్నారు. సరిపడు సిబ్బంది ని నియమించుకొని యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తు లను పరిష్కరించాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు అన్ని దరఖాస్తులను పరిష్కారం అయ్యే





విధంగా చూడాలన్నారు. దరఖాస్తుదారులకు సరైన సమాచారం అందించాలని పేర్కొన్నారు. అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లతో, అన్ని మండలాల తహసీల్దార్ లతో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ గూగుల్ మీటింగ్ ద్వారా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీత గడువులో దరఖాస్తు ల పరిష్కారం పూర్తి కావాలన్నారు. వీసీ అనంతరం అదనపు కలెక్టర్ బచ్చన్నపేట తహసీల్దార్ కార్యాలయన్ని సందర్శించి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఇప్పటి వరకు ఎన్ని పరిష్కరించారు, ఏ విధంగా పరిశీలిస్తున్నారు తదితర అంశాలను తహసీల్దార్ ను అడిగి తెలుసుకొని తగు సూచనలను జారీ చేసారు. వీసీ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరెట్ ఏవో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



## రాయితీ పొందిన జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళలు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి జూలై 15 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు సక్రమ చెల్లింపులద్వారా పొందిన వడ్డీ రాయితీ వివరములు ఆర్థిక సంవత్సరం 2023 –2024 నకు గాను 3.26 కోట్ల రూపాయలు, 4409 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగినదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్, 2024 నుండి జనవరి, 2025 వరకు8.97 కోట్లరూపాయలు 5,233 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగిందని, ఫిబ్రవరి, మార్చి, 2025 వరకు1.91 కోట్ల రూపాయలు 5308 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగిందని, ఇందిరా మహిళా శక్తి సంబరాలలో బాగంగా 10.88 కోట్ల రూపాయలు వడ్డీ రాయితీ అందచేయడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతి గడప నుండి విధిగా చెత్త సేకరణ జరగాలి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### 37,38 డివిజన్ లలో క్షేత్ర స్థాయి శానిటేషన్ తనిఖీ లు



వరంగల్ టౌన్, జూలై 15, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి గడప నుండి విధిగా చెత్త సేకరణ జరగాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళ వారం నగర పరిధి లోని 37, 38 డివిజన్ ఖిలా వరంగల్ ప్రాంతంలో కమిషనర్ క్షేత్రస్థాయిలో సందర్శించి సానిటేషన్ నిర్వహణ తీరును పరిశీలించి నిర్వహణ విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తను వేరుగా సేకరించాలని ప్రతి డివిజన్ లో ఇద్దరు జవాన్ లు మాత్రమే విధులు నిర్వహించాలని తెలిపారు. ఆయా డివిజన్లలో పారిశుద్ధ్య సిబ్బంది ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారో జవాన్లకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సిబ్బంది హాజరు నిర్వహణ పారదర్శకం గా కొనసాగాలని పేర్కొన్నారు. నిర్దేశించిన ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల లక్ష్యాలను జవాన్ లు చేరుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఏం హెచ్ ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ పాల్గొన్నారు.



# శానిటేషన్ సిబ్బంది సేవలు భేష్



ఆసుపత్రి అద్దంలా మెరుస్తుంది

ఎప్పుడు ఇలానే ఉండేలా చూసుకోవాలి

ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలి

రోగులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

కమలాపూర్ లోని సిహెచ్ సి, పీహెచ్సీలను ఆకస్మికంగా

తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్






కమలాపూర్ జూలై 15 మేజర్ న్యూస్ సూర్య :హనుమకొండ జిల్లా కమలాపూర్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం కమలాపూర్ మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి, ఐపి, లేబరేటరీ, ఫార్మసీ, ఎక్స్ రే యూనిట్, పేషంట్లకు అందించే ఆహారం ను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాలలోని ఆయా విభాగాలను సందర్శించి వాటి వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అందుకు కావలసినటువంటి ఫిలిమ్స్, రి ఏజెంట్స్ గురించి ఇండెంట్ చేయాలన్నారు. కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ప్రసూతి సేవల వివరాలను తెలుసుకొని గర్భిణీల చెక్ అప్, స్కాన్స్ సంఖ్య పెంచాలని అలాగే మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సాధారణ ప్రసవాలు అక్కడే జరిగేలా ప్రోత్సహించాలన్నారు. ఆశాలు, ఏఎన్ఎం లతో ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓ కు సూచించారు. సామాజిక ఆరోగ్య కేంద్రానికి కావలసినటువంటి మందులు సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుండి ఏ విధంగా అందుతున్నాయి, రికార్డులు ఎలా మెయింటైన్ చేస్తున్నారో అడిగి తెలుసుకుని స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. వార్డులో అడ్మిట్ అయి ఉన్నటువంటి పేషెంట్స్ ను పలకరించి వారికి సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వార్డులో ఇద్దరు డయేరియాతో అడ్మిట్ అయిన పేషెంట్స్ ఉండడంతో వారికి అందుతున్న తాగునీటిని పరిశీలించాలని ఎంపీడీవో గుండె బాబు ని ఆదేశించారు. కమలాపూర్ లో ఎన్ని రకాల పరీక్షలు చేస్తున్నారు అలాగే తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ కి ఏఏ పరీక్షల నిమిత్తం శాంపుల్స్ పంపిస్తున్నారనే వివరాలను ల్యాబ్ టెక్నీషియన్ లు చంద్రమౌళి,నాగరాజు లను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న శానిటేషన్ సిబ్బంది వివరాలను తెలుసుకొని ఆస్పత్రిని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి అద్దంలా మెరుస్తుందని సరిపడా సిబ్బంది లేకపోయినా ఇంతలా పరిశుభ్రంగా ఉంచడం గర్వించదగ్గ విషయం అన్నారు. సీజనల్ వ్యాధుల సమయంలో శానిటేషన్ సిబ్బంది సేవలు కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ గౌతమ్ చౌహన్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, సిహెచ్సి సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, ఆర్ఎంఓ వరుణ్ కుమార్, డాక్టర్ విజిత, డాక్టర్ వరుణ్ మాధవ్, డాక్టర్ భానుచందర్,హెచ్ ఈ ఓ రవీందర్, పి హెచ్ ఎన్ లీలావతి, టిబి నోడల్ పర్సన్ ప్రభాకర్,సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ దుర్గ, ఆరోగ్య పర్యవేక్షకురాలు అమృతమ్మ, ఆరోగ్య మిత్ర రవీందర్, హెల్త్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

---

వ్యవసాయ,సహకార శాఖ సొసైటీల సీఈవోలు, మండల వ్యవసాయ అధికారులతో

# యూరియా ఫర్టిలైజర్స్ పై సమీక్ష




డిమాండ్ కు అనుగుణంగా యూరియా ఇతర

ఫర్టిలైజర్స్ సిద్ధంగా ఉంచాలి

అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

వ్యవసాయ అధికారులతో సమీక్ష



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 15,మేజర్ న్యూస్ (సూర్య): డిమాండ్ కు అనుగుణంగా యూరియా ఇతర ఫర్టిలైజర్స్ సిద్ధంగా ఉంచాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు.మహబూబాబాద్ కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ సీఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులకు జిల్లాలోని యూరియా, ఫర్టిలైజర్స్ తదితర అంశాలపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, రుణమాఫీ, తదితర పథకాల ద్వారా రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.జిల్లాలోని (18) మండలాలకు సరిపడా ఎరువులు, 7346, మెట్రిక్ టన్నుల యూరియా, సీడ్స్, ఫర్టిలైజర్ , కావలసిన అన్ని సిద్ధంగా ఉన్నాయని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు, కల్తీ ఎరువులు అమ్మితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని క్రమం తప్పకుండా ప్రత్యేక బృందాలు తనిఖీ నిర్వహించాలని సూచించారు. సొసైటీల ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్క రైతుకు ఎరువుల పంపిణీ చేయాలని సూచించారు. రైతులతో వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్స్ మురళి, విజయ్ చందర్, అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

---

## రేగొండ వేణుగోపాల స్వామి

## ఆలయ గోపురానికి కొత్త రూపం



రేగొండ, జులై 15,మేజర్ న్యూస్ (సూర్య) : రేగొండ మండల కేంద్రంలో ప్రాచీనంగా వెలసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయానికి త్వరలోనే నూతన గోపురం నిర్మించనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటించింది. ఆలయ అభివృద్ధి దిశగా ప్రముఖ దాత, రంగయ్యపల్లి వాసి, ప్రస్తుతం హైదరాబాద్లో నివసిస్తున్న డా. ఏడునూతుల సీతా రాంరెడ్డి ముందుకొచ్చి గోపుర నిర్మాణానికి పూర్తి ప్రణాళికను సిద్ధం చేసినట్టు కమిటీ వెల్లడించింది. ఆలయ చరిత్ర ప్రకారం, స్వాతంత్ర్యం పూర్వం ఏడు నూతుల సీతయ్య ఈ ఆలయాన్ని నిర్మించగా, అప్పటి నుండి సముద్రాల నారాయణాచార్యులు అనంతరం సురేష్ ఆచార్యులు అర్చక సేవలు నిర్వహిస్తూ ఆలయానికి శ్రద్ధగా సేవలందించారు. ఆలయ కమిటీ పేర్కొన్న విషయాల ప్రకారం ఆలయం అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే కల్యాణ మండపం, ముందుభాగం షెడ్డు, స్వాగత తోరణం, సాళహారం వంటివి నిర్మాణాంతర దశలో ఉన్నాయి. ఇవన్నీ పూర్తయ్యాక నూతన గోపుర నిర్మాణానికి పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ప్రత్యేకంగా ఎటువంటి విన్నవనలు లేకుండా స్వయంగా ఆలయ అభివృద్ధికి రూ. 40 లక్షలకు పైగా ఖర్చు చేస్తుండటంపై ఆలయ కమిటీ డా. సీతా రాంరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసింది. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించింది.ఈ గోపుర నిర్మాణం భక్తులందరికి ఆధ్యాత్మిక తృప్తి, గ్రామానికి గర్వకారణంగా నిలుస్తుందనే నమ్మకం కమిటీ వ్యక్తం చేసింది.

## కన్నాయిగూడెంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు కలకలం

**కన్నాయిగూడెం గుత్తి కోయ గూడెంలో ప్రత్యక్షం**



కన్నాయిగూడెం, జులై 15 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని పలు గుత్తి కోయ గూడెంలల్లో గత అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మావోయిస్టులకు వ్యతిరేకంగా మావోయిస్టుల పరిరక్షణ ప్రజా ఫ్రంట్ పేరుతో పోస్టర్లు వెలిశాయి. ఆ పోస్టర్లల్లో ఈ విధంగా ఉంది. మావోలకు వ్యతిరేకంగా ప్రజా ఫ్రంట్ తెలంగాణ పేరు మీద ములుగు జిల్లా మావోయిస్టులు.సిద్ధాంతం కోసం అడవి పాలైన అన్నల్లారా, అక్కల్లారా మీరు నమ్మిన సిద్ధాంతం సామాన్యునికి అశాకిరణం ఎన్నడైంది? మీకు ఎదురైన సవాళ్లు, తద్వారా వచ్చే పరిణామాలు విశ్లేషిస్తే మీకు ఆత్మసంతృప్తిని మిగిల్చిందేదిఆత్మసంతృప్తి లేని ఆత్మగౌరవంతో ముందుకు పోతున్న మీ 40 ఏండ్లనాటి ఉద్యమ బాట ప్రజాధరణ లేక మోడువారిన బీడు భూమిలాగా అయ్యింది మావోయిస్టు అగ్ర నాయకుల్లారా ఇకనైనా మీ కాలం చెల్లిన సిద్ధాంతాన్ని వీడి, కాలానుగుణంగా మారిన ప్రజల జీవన విధానంలో పాత్రులు కండి అడవిని వీడి ప్రజల్లోకి రండి ప్రజాస్వామ్య గొంతుక కండి! ఆయుధాలు మనకొద్దు - ప్రజామోద మార్గమే మనకు ముద్దు ఆయుధాలు వీడండి- జనజీవన స్రవంతిలోకి రండి! మీ మేధస్సును ప్రజల అభివృద్ధికి ఉపయోగించండని పోస్టర్ లో సూచించారు.

## విద్యుత్ మోటార్లకు కెపాసిటర్ అమర్చుకోవాలి

**పొలం బాట కార్యక్రమంలో**

**వర్ధన్నపేట ఏడిఈ నటరాజ్**




రాయపర్తి జులై 15 (మేజర్ న్యూస్ సూర్య ): రైతులు తమ వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లను బిగించుకోవాలని దాని వలన రైతులకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని వర్ధన్నపేట ఏడిఈ నటరాజ్ రైతులను కోరారు పొలం బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ఎస్ ఎస్ 40 ట్రాన్స్ఫార్మర్ దగ్గర విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట డివిజన్ ఏఈ నటరాజ్ పాల్గొని రైతులకు విద్యుత్ వినియోగం పట్ల అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ఐఎస్ఐ గల మోటర్లు మరియు స్టార్టర్లు వినియోగించుకోవాలని అదేవిధంగా ప్రతి మోటర్కు కెపాసిటర్ బిగించుకోవడం వలన నాణ్యమైన విద్యుత్తు రావడం జరుగుతుందన్నారు. దానివలన రైతులకు ఎలాంటి మోటర్ కాలడం గాని ట్రాన్స్ఫార్మర్ కాలడం గాని జరగదు అన్నారు అదేవిధంగా మీ యొక్క ట్రాన్స్ఫారం దగ్గర విద్యుత్ సిబ్బందికి తెలియకుండా ఎలాంటి విద్యుత్ మరమ్మతులు పనులు చేయకూడదు చేసిన యెడల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు అదేవిధంగా మీ యొక్క ఇంటి దగ్గర దుస్తులు ఆరవేసుకోవడానికి ఐరన్ వైర్లు వాడకూడదు అన్నారు ఐరన్ వైర్లు వాడడం వలన విద్యుత్ షాక్ కు గురయ్యే ప్రమాదం ఉందన్నారు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించడం అవసరం అన్నారు ఈ కార్యక్రమంలో రాయపర్తి ఏఈ పెద్ది రవలి సబ్ ఇంజనీర్ ,విక్రమ్ లైన్మెన్ ,వెంకన్న రమేష్ మహేష్ శేఖర్ సిబ్బందితో వచ్చి ఈ యొక్క కార్యక్రమంలో రైతులు యాకూబ్ , వెంకన్న భాస్కర్ బిక్షం రాజు రమేష్ బక్షిత్ ఆయా రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.


### భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం

# భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్**

**రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు**

**కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిసిఎల్ఏ**



ములుగు, సూర్యప్రతినిధి జులై 15 (మేజర్ న్యూస్): భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ తెలిపారు. మంగళవారం సిసిఎల్ఏ లోకేష్ కుమార్ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఫైల్ ప్రాసెస్ మొత్తం ఆన్లైన్ పద్ధతి లో ప్రొసీజర్ ప్రకారం మాత్రమే నిర్వహించాలని, త్వరలో దరఖాస్తు పెండింగ్ ఎక్కడ ఉన్నది చెక్ చేసుకునే అవకాశం ప్రజలకు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హై కోర్టు నుంచి వచ్చే తీర్పు మేరకు సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం వాటిని మినహాయించి మిగిలిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటాలి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**పల్లె పల్లెలో వన మహోత్సవాన్ని విధిగా నిర్వహించాలి**

**ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి**

**ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నైజం**

**సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు**

**పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



రాయపర్తి జులై 15 మేజర్ న్యూస్ సూర్య: సమాజంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి పర్యావరణాన్ని పరిరక్షించాలని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 2025వ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందన్నారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు.

**ఇందిరమ్మ ఇండ్లతో పేదల కల సహకారం**

రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు నిరుపేదలందరికీ గూడు నీడ ఉండాలన్నదే తమ లక్ష్యమని అందులో భాగంగానే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని ఇందిరమ్మ ఇండ్ల తో పేదల సొంతింటి కల సహకారం అవుతుందన్నారు ఎమ్మెల్యే అన్నారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే అనుమతి పత్రాలు అందజేశారు. స్వర్గీయ ఇందిరమ్మ కాలం నుండి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన నిలబడుతూ పక్కా నివాస గృహాలను నిర్మించి ఇవ్వడం చరిత్రాత్మకం అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నిర్విరామంగా నిరంతరం కొనసాగుతుందన్నారు. ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వం నైజం అని అభివర్ణించారు. పేద ప్రజల పక్షాన నిలబడే ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక హామీని అమలు చేసి లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని ఏ నాగమణి, తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఎంపీడీఓ గుగులోత్ కిషన్ నాయక్, ఎంపీఓ కూచన ప్రకాష్, ఏఓ వీరభద్రం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు కోతి కళ్యాణ్ గౌడ్, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, మచ్చ నీలయ్య, పెండ్లి మహేందర్ రెడ్డి, ఎండి కాజా మియా కుందూరు జయపాల్ రెడ్డి ఉల్లెంగుల యాదగిరి, సుదర్శన్ రెడ్డి, ఎండి నాయిమ్, కాంచనపల్లి వనజారాణి కోటేశ్వర్ పాల్గొన్నారు.






# ఝాన్సీ రెడ్డిని విమర్శిస్తే పుట్టగతులు ఉండవు

### తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ ఆమ్యా నాయక్

తొర్రూర్ జూలై 15 మేజర్ న్యూస్ (సూర్య) అన్నం పెట్టిన ఝాన్సీ రెడ్డికి కన్నం పెట్టే విధంగా విమర్శిస్తే పుట్టగతులు ఉండవని తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ మ్యా నాయక్ అన్నారు. మంగళవారం తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి గత కొన్ని రోజులుగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని వ్యక్తిగతంగా విమర్శిస్తూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేపడుతూ తన భజన బ్యాచ్ తో విమర్శలు చేయించడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా ఝాన్సీ రెడ్డిని అమెరికా నుండి తానే తీసుకొచ్చానని తానే గెలిపించాలని స్థానిక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను తప్పుదోవ పట్టించే విధంగా పలు మీడియాలలో మాట్లాడడం హేయమైన చర్య అన్నారు. ఝాన్సీ రెడ్డి బ్రాండ్ తోనే ఈ ప్రాంతంలో నీ రాజకీయమనగడ కొనసాగుతుందని, సొంతవాడిగా నిన్ను నమ్ముకొని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి కట్టబెట్టడం ఝాన్సీ రెడ్డి భిక్ష అన్న సంగతి గుర్తుంచుకుంటే బాగుంటదని ఆయన హితవు పలికారు. ఆమె ఇచ్చిన పదవితోనే పాలకుర్తి నియోజకవర్గం లో పర్యటిస్తూ శివుడు వరం పొందిన బస్మాసురుడు శివుడి నెత్తినె చేయి పెట్టబోయిన చందంగా నీ తీరు ఉండడం సరికాదన్నారు. నీవు నిజాయితీగల వ్యక్తి అయితే ఝాన్సీ రెడ్డి ఇచ్చిన పదవికి రాజీనామా చేసి మాట్లాడాలని సవాల్ విసిరారు. నియోజకవర్గంలో కొంతమంది రాజకీయ భిక్షాటకులను గుంపుగా చేసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం చేకూర్చే విధంగా, ఎర్రబెల్లి దయాకర్ రావు ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని కాంగ్రెస్ పార్టీ






కార్యకలాపాలలో తలదూస్తూ నిక్కచ్చన కాంగ్రెస్ పార్టీ నాయకున్ని అని బీరాలు పలికితే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. నీవు ఈ ప్రాంతానికి పరిచయం లేనప్పుడే గత 40 ఏళ్ల కిందనే ఈ ప్రాంతంలో ఓ ప్రభుత్వ ఆస్పటల్ ను చర్లపాలెంలో పాఠశాలను తెలంగాణ ప్రాంతంలో అనేక జిల్లాలలో కోకొల్లలుగా సామాజిక సేవా కార్యక్రమాలు ఝాన్సీ రెడ్డి చేపట్టిన సంగతి తిరుపతి రెడ్డి తెలుసుకుంటే బాగుంటదని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను మరిచి తానే రాజకీయ ప్రవేశం చేశానని చెప్పుకోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఇకనైనా తిరుపరెడ్డి కాంగ్రెస్ పార్టీ పై తీరు మార్చుకొని వస్తే పార్టీ అంతర్గత విషయాలు చర్చించుకోవడానికి ఝాన్సీ రెడ్డి సుముఖంగా ఉందని ఆయన తెలిపారు. మీరు నిజమైన వ్యక్తులైతే పార్టీ సంస్థ గత విషయాలను సమూహంగా కూర్చొని సమస్యను పరిష్కారం చేసుకోవాలని తెలిపారు. లేనియెడల ఝాన్సీ రెడ్డి పై గాని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల పైన గాని తప్పుడు ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి ఝాన్సీ రెడ్డి సమక్షంలో పార్టీ నుండి బహిష్కరించవలసి ఉంటదని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేపడుతున్న వారిని పార్టీ నుంచి బహిష్కరించడం జరిగింది వారిలో చిట్టి మల్ల మహేష్, మెరుగు మల్లేశం, ఎద్దు మహేష్ ధర్మారపు శ్రీను ధర్మారం వంశీకృష్ణ, లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఓయు జెఏసి అధికార ప్రతినిధి నరేష్ పవర్ కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, టౌన్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ పెద్ద వంగర మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బసనబోయిన రాజేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండాల నరసయ్య మేకల కుమార్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష వెలుగు రాజేశ్వరి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## సెయింట్ పీటర్ ఫార్మసీ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్



హసన్పర్తి, జులై 15, మేజర్ న్యూస్ (సూర్య): హనుమకొండలోని విద్యానగర్ లో గల సెయింట్ పీటర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కాలేజీలో 27వ గ్రాడ్యుయేషన్ డే బి.ఫామ్, ఎం.ఫామ్, ఫామ్.డి విద్యార్థినీ విద్యార్థులకు అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా డాక్టర్ చంద్ర గోపరాజు గారు సీనియర్ సైంటిస్ట్ (యు ఎస్ ఏ), ప్రొఫెసర్ జె.కృష్ణవేణి (కాకతీయ యూనివర్సిటీ)ముఖ్య అతిథులుగా కాలేజీ వ్యవస్థాపకుడు తుమ్మ బాలరెడ్డి, కాలేజీ చైర్మన్ టి.జైపాల్ రెడ్డి అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలేజీ చైర్మన్ టి. జైపాల్ రెడ్డి గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ ని ఆహ్వానించి, అభినందించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీ దుర్కే గ్రాడ్యుయేట్ స్టూడెంట్ ల ను అకాడమి క్ ర్యాంక్ తో పాటు పీజీ సెట్ జి.పాట్ ర్యాంకర్లని అభినందించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ చంద్ర గోపరాజు గారు క్యాన్సర్ ను గుర్తించే పరిశోధనల గురించి, ట్రాన్స్ నేషనల్ పి హెచ్ డి గురించి చెప్పారు. కార్యక్రమంలో భాగంగా అకాడమిక్ ర్యాంకర్స్ కి బంగారు పథకాలతో పాటు అందరికీ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ బహూకరించారు. ఫార్మసిస్ట్ ప్రతిజ్ఞతో కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

## గోదావరి జలాలతో చెరువులు కుంటలు నింపాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య



జఫర్ గడ్, జూలై 15 మేజర్ న్యూస్ సూర్య:మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటలను గోదావరి జలాలతో నింపాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పెద్ద చెరువును తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. వారు మాట్లాడుతూ గత రెండు నెలలగా వర్షాలు లేక చెరువులు కుంటలు ఎండిపోయాయని తెలియజేశారు. రైతులు వరినారు పోసుకొని, పత్తి రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. వర్షాలు లేక రైతులు దిగులు చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్టించుకుని దేవాదుల ద్వారా గోదావరి జలాలను చెరువులను కుంటలను నింపాలని అన్నారు వారికి నీరు అందించాలంటే దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా మండలములోని ప్రతి చెరువును, కుంటలను నింపాలని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోని రిజర్వాలను గోదావరి జలాలతో నింపి రిజర్వాయర్ల ద్వారా చెరువులనుకుంటను నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల్ నాయకులు కాట సుధాకర్,రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, మండల నాయకులు నల్ల తీగల శ్రీనివాస్, ఎండి శంషాద్దీన్, సాకి నర్సింగొౌ, బంగారు చిరంజీవి, వడ్లకొండ రాజు,అనిల్, తాటికాయల బాబు, అలిమ్, వేల్పుల పెద్ద రాములు, తదితరులు పాల్గొన్నారు.


# షాపులో చొరబడి చైన్ స్నాచింగ్



వర్ధన్నపేట జూలై 15 (మేజర్ న్యూస్ సూర్య) : వర్ధన్నపేట పట్టణ పరిధిలోని డిసి తండాలో మంగళవారం తెల్లవారుజామున ఇద్దరు యువకులు షాపులోకి చొరబడి అమెపై ఉన్న బంగారు చైన్ ఎత్తుకెళ్లిన సంఘనట సంచ లం సృష్టించింది. వర్ధన్నపేట ఎస్ఐ రాజు కథనం ప్రకారం డిని తండాకు చెందిన



బానోతు పూరి(65) అనే వృద్దురాలు కిరణాం షాపు నడుపుతుంది. ఆమె కుమారుడు హైదరాబాదు వెళుతుండడంతో ఇంటిలోనే షా పు ఉండడంతో




తెల్లవారుజామున లేచి 3.30గంటలకు షాపు తెరిచింది. కుమారుడు వెళ్లడంతో ఇది గమనించి ఇద్దరు యువకులు షాపుకు వచ్చి టీ కావలని అడగడంతో టీ లేదని సమాదం ఇచ్చింది. వాటర్ బాటిల్ కావాలని అడగడంతో వాటర్ సైతం లేదని చెప్తుడడంతో వృద్ధురాలు దగ్గరకు వెళ్లి మెడపై ఉన్న 3.50 తులాల గోల్ చైన్ లాక్కోని స్కూటిపై పరారయ్యారు. ఆమె వారితో పెనుగులాడిన వారు ఇద్దరు ఉండడం వృద్దు రాలు ఒక్కతే ఉండడంతో వారిదే పైచెయ్యి అయ్యింది. వారి పెనుగులాటలో యువకులకు చెందిన చదరు, టోపి అక్కడ పడిపోయ్యాయి. ఆమె అరిచి మొత్తుకున్న తెల్లవారుజామున కావడంతో ఎవ్వరు రాలేదు. చైన్ దొంగతనం చేసిన యువకులు వర్ధన్నపేట వైపు వెళ్లారని వృద్ధురాలు తెలపడంతో సిసి కెమరాలను పరిశీలించడంతో పాటు కేసును చెదించడానికి పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

# ఎంజెపి పాఠశాలను సందర్శించిన కలెక్టర్







### విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించే విధంగా తీర్చిదిద్దాలి

### విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించిన కలెక్టర్


### పాఠశాల ఆవరణలో మొక్కను నాటిన కలెక్టర్ స్నేహ శబరిష్

కమలాపూర్ జూలై 15 మేజర్ న్యూస్ సూర్య :విద్యార్థులను చదువుతోపాటు క్రీడలు, ఆసక్తి ఉన్న ఇతర రంగాల్లో రాణించే విధంగా ఉపాధ్యాయులు తీర్చి దిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం కమలాపూర్ లోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా పాఠశాలలోని పలు తరగతుల విద్యార్థులతో జిల్లా కలెక్టర్ సంభాషించారు. విద్యార్థుల అభ్యసన విధానం, పాఠశాల విద్యా విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్, బెల్టులు, టైలు, బ్యాగులు అందరికీ అందాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారా అని విద్యార్థులను అడిగారు. ఐదో తరగతిలో చేరిన విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాల వాతావరణం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. భోజనం, ఆహార పదార్థాలు బాగుంటున్నాయా అని, పాఠశాల టైం టేబుల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ సదుపాయాలు, బోధనా విధానాల గురించి కూడా వివరంగా తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న సైన్స్ ల్యాబ్ ను పరిశీలించి ల్యాబ్ లోని పరికరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం,ఆహార పదార్థాలను అందించాలన్నారు. పాఠశాలలో ఎప్పుడు పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పరిశుభ్రత, విద్యార్థుల అభ్యసన ప్రగతి, విద్యార్థుల ఆసక్తి అభిరుచిని గురించి ప్రశంసించారు. పాఠశాలను సందర్శించిన సందర్భంగా ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ మొక్కను నాటి నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఎంజెపి వరంగల్ ఆర్సీవో రాజ్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ తాడూరి రవీందర్, స్థానిక తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో బాబు, తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తరలింపు వాహనాలను మానిటరింగ్ చేయాలి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

వరంగల్ టౌన్, జూలై 15, మేజర్ న్యూస్ సూర్య: చెత్త తరలింపు వాహనాలను మానిటరింగ్ చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐసిసిసి కేంద్రాన్ని కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి నిర్వహిస్తున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా నిర్వాహకులు ఐసిసిసి పనితీరు ను వివరిస్తూ వేరియబుల్ మెసేజ్ డిస్ప్లే, పెలికాన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, జి ఐ ఎస్ డేటా సెంటర్ ఇన్స్పెక్షన్, కమాండ్ కంట్రోల్ సెంటర్, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఎన్విరాన్మెంటల్ సెన్సార్ సిస్టం పని తీరును వివరించారు. ఇంటిగ్రేటెడ్ కెమెరాలు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి ఏ సి టి ఎస్, ఎన్ఫోర్స్మెంట్ సిస్టమ్ ను పోలీసు విభాగం వారు మానిటరింగ్ చేస్తారని కమిషనర్ కు వివరించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కోసం కేటాయించిన వాహనాలను ప్రత్యేకం గా ట్రాకింగ్ చేయాలని, వాహనం ట్రాన్స్ఫర్ స్టేషన్ కు గాని డంప్ యార్డ్ వెళ్లిన వాహనాలను శానిటేషన్, ఇంజనీరింగ్ అధికారులు ప్రతి రోజూ మానిటరింగ్ చేయాలని తెలిపారు. వాహనాలకు సంబంధించిన సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అందజేయాలని, జీ డబ్ల్యు ఎం సి నుండి ట్రాకింగ్ ,మానిటరింగ్ కోసం అధికారిని కేటాయించి మానిటరింగ్ సజావుగా సాగేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఐ టి మేనేజర్ రమేష్, మాట్రిక్స్ ఆల్వి, ఎటర్నల్ సొల్యూషన్స్ ప్రతినిధులు నరసింహ, నికిషా, బెంజిమెన్, శ్రీధర్, కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.







# బోనాల పండగకు విస్తృత ఏర్పాట్లు చేయండి

### నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ టౌన్, జూలై15, మేజర్ న్యూస్ సూర్య: నగరవ్యాప్తంగా జరగనున్న శ్రావణ మాస పోచమ్మ బోనాల పండుగకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్, విభాగ ఆధికారులతో త్వరలో జరుగనున్న శ్రావణ మాస పోచమ్మ బోనాల నేపద్యం లో చేయాల్సిన ఏర్పాట్ల పై జరిగిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ శ్రావణ మాసం లో పోచమ్మ బోనాల నేపథ్యంలో అమ్మ వారిని దర్శించుకునేందుకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నగరంలోని అన్ని ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్ల తో పాటు అంతర్గత రహదారులకు డస్టింగ్ వేయాలన్నారు. బల్దియాలోని 66 డివిజన్లలో పలు పథకాల క్రింద కొనసాగుతున్న అభివృద్ధి పనులపై డివిజన్ల వారిగా ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. టెండర్ ప్రక్రియలో ఉన్న పనులను త్వరగా మొదలుపెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎస్ ఈ మహేందర్, ఈ ఈ లు శ్రీనివాస్, రవికుమార్, సంతోష్ బాబు, మాధవి లత తో పాటు డిఈలు ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిబంధనల మేరకే ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక రవాణా

### ఇన్చార్జి తాహసిల్దార్ సురేష్ బాబు,ఎంపీడీవో సుమనావాణి

తాడ్వాయి జూలై 15మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహ నిర్మాణాల కోసం ఇసుక నిబంధన మేరకే సరఫరా జరుగుతుందని డిప్యూటీ తాహసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో సుమనవాణి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇసుక రవాణా చేసేందుకు మండలంలో ఏడు ఇసుక రీచ్ లను ఏర్పాటు చేశామని. టిప్పర్ ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వడం జరిగిందని వేబిల్ ద్వారానే ఇసుక రవాణా చేపట్టడం జరుగుతుందని వేబిల్ లేకపోతే వెహికల్ సీజ్ చేయడం జరుగుతుందని మండలంలోని ప్రతి లబ్ధిదారులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా సరైన ధరలకే సరఫరా చేస్తున్నారు.రెవెన్యూ శాఖలు కఠిన నిఘా ఉంచాయని మండల పరిధిలో అనుమతుల ప్రకారం మాత్రమే ఇసుక తరలించాల్సి ఉంటుందని,దానికి విరుద్ధంగా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక రవాణా సమయం ఉదయం నుండి సాయంత్రం వరకు మాత్రమే.ప్రభుత్వ సెలవులలో రవాణా నిషేధం ట్రాక్టర్ యజమానులు తప్పనిసరిగా నంబర్ ప్లేట్, వాహన పత్రాలు కలిగి ఉండాలి. అనుమతి ఉన్న చోటు కాకుండా వేరే ప్రదేశానికి ఇసుక తరలిస్తే వాహనం సీజ్ చేస్తామని తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ విద్యార్థులు ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోండి



హనుమకొండ, జూలై 15, మేజర్ న్యూస్ సూర్య: విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) వరంగల్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇచ్చే ప్రతిభా పురస్కారాలకు విశ్వబ్రాహ్మణ విద్యార్థిని,విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని అధ్యక్షులు శ్రీరామోజు నాగరాజారావు, ప్రతిభా పురస్కారాల కన్వీనర్, వోపా అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ తెలిపారు. మంగళవారం హనుమకొండ రెడ్డి కాలనీ లోని వోపా కార్యాలయంలో ముఖ్య నాయకులతో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. 2025 సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తుతో పాటు, మార్కుల సర్టిఫికెట్,బోనఫైడ్ లేదా కండక్ట్ సర్టిఫికెట్,క్యాస్ట్ సర్టిఫికెట్,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు 9440313745 నెంబర్ కు జులై 30 వరకు పంపాలన్నారు. గడువులోగా అందిన దరఖాస్తులలో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి నగదు, ప్రశంసా పత్రం అందించి శాలువాతో ఘనంగా సత్కరించునున్నట్లు వారు తెలిపారు. అవసరాన్ని బట్టి ప్రోత్సాహక బహుమతులు కూడా ఇవ్వబడతాయని, ప్రతిభా పురస్కారాల ఎంపికలో కమిటీదే తుది నిర్ణయమన్నారు. ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన విద్యార్థుల వివరాలు, పురస్కారాలు ఇచ్చే తేదీ, వేదిక త్వరలో వెల్లడించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వోపా ప్రధాన కార్యదర్శి మహేశ్వరం భిక్షపతి, కోశాధికారి శ్రీరామోజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు

# గ్యాస్ కనెక్షన్ల ఏర్పాటుకు చర్యలు




### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూలై 15, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు గ్యాస్ కనెక్షన్లు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, గ్యాస్ ఏజెన్సీ డీలర్లతో కలెక్టర్ సమావేశమై తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కట్టెల పొయ్యితో కాకుండా గ్యాస్ ద్వారా వంట చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 500 ప్రభుత్వ పాఠశాలల్లో గ్యాస్ సిలిండర్ కనెక్షన్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అందుకు ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు సహకరించాలని కోరారు. ప్రతి మండలానికి సుమారు 35 నుండి 40 ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నందున ఆయా మండల ఎల్పిజి ఏజెన్సీల నుండి గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసేలా చూడాలని ఎల్పిజి ఏజెన్సీ ప్రతినిధులను కోరారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆర్ బి ఎస్ కె ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో, కేజీబివి లలో విద్యార్థులకు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయుటకు సంబంధిత విద్యా సంస్థలు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు జిల్లా బీసీ ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు మండల విద్యాశాఖ అధికారులు, కెజిబివి స్పెషల్ ఆఫీసర్లు, గ్యాస్ ఏజెన్సీ డీలర్లతో తదితరులు పాల్గొన్నారు .

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరా ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఇవ్వాలి

### రేగొండ ఎస్ఐ సందీప్ కుమార్ స్పష్టం



రేగొండ, జూలై 15, మేజర్ న్యూస్ (సూర్య) : ఇందిరమ్మ పథకం కింద గృహ నిర్మాణాలు చేపట్టిన ప్రజలకు ప్రభుత్వ ధరలకే ఇసుక అందించాల్సిందిగా రేగొండ ఎస్ఐ సందీప్ కుమార్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా సరైన ధరలకే సరఫరా జరుగుతున్నదా అన్న దానిపై పోలీస్, రెవెన్యూ శాఖలు కఠిన నిఘా ఉంచాయని చెప్పారు. సోమవారం ఎంపీడీవో వెంకటేశ్వర రావు, ఎమ్మార్వో శ్వేత లతో కలిసి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... మండల పరిధిలో అనుమతుల ప్రకారం మాత్రమే ఇసుక తరలించాల్సి ఉంటుందని, దానికి విరుద్ధంగా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇసుక రవాణా నిబంధనలు ఇలా రవాణా సమయం: ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే. ప్రభుత్వ సెలవులలో రవాణా నిషేధం. ట్రాక్టర్ ధరలు రేగొండ మండలం రూ.3,000, కొత్తపల్లిగోరి పరిధి రూ.3,500. ట్రాక్టర్ యజమానులు తప్పనిసరిగా నంబర్ ప్లేట్, వాహన పత్రాలు కలిగి ఉండాలి. అనుమతి ఉన్న చోటు కాకుండా వేరే ప్రదేశానికి ఇసుక తరలిస్తే వాహనం సీజ్, క్రిమినల్ కేసు నమోదు.

#### చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు

ఎస్ఐ సందీప్ ఇసుక రవాణా విషయంలో చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని, మొదటి సారి రూ.25,000 జరిమానా, రెండవ సారి 50,000 జరిమానా, మూడవ సారి కోర్టు డిపాజిట్, కేసు నమోదు చేస్తామన్నారు. నియోజకవర్గం వెలుపలకి ఇసుక తరలించినా కేసు నమోదు చేస్తామని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.



#### ప్రజలు మోసపోకండి – అధికారిక రేట్లకే ఇసుక తీసుకోండి

ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేస్తే, లేక సరైన పత్రాలు లేని వాహనాలపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానం వచ్చినప్పుడు పోలీసులు లేదా రెవెన్యూ అధికారులను సంప్రదించాలన్నారు.

# ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేయాలి

**మాజీ ఎమ్మెల్యే రాజయ్య**

**కడియం ఒక కట్లపాము: బి ఆర్ ఎస రాష్ట్ర నాయకులు**

**ఏనుగుల రాకేష్ రెడ్డి**

**అధికార పార్టీ గెలిస్తేనే అభివృద్ధి**

**జరుగుతుందనే ప్రచారాన్ని తిప్పి కొట్టాలి**

**ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకం**

**అందించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిది**

**గ్రామాలలో ఓటు అడిగే**

**హక్కు ఒక్క బీఆర్ఎస్ కే ఉంది ఒక్కో ఇందిరమ్మ ఇంటి**

**లబ్ధిదారుల వద్ద లక్ష రూపాయల వసూలు**



జఫర్ గడ్, జూలై 15 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేయాలని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం లో టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల ఇన్చార్జ్ పసునూరి మహేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలను ఎన్నో విధాలుగా అభివృద్ధి చేశారని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి పార్టీలకు అతీతంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని రైతులకు రైతుబంధు, రైతు బీమా, వృద్ధులకు వితంతువులకు గీత చేనేత కార్మికులకు 2000 పెన్షన్, వికలాంగులకు 4000 పెన్షన్ ఇచ్చిన ఘనత కెసిఆర్నే లేని ఆయన తెలిపారు గత ప్రభుత్వంలో అనేక ప్రాజెక్టు నిర్మించి నియోజకవర్గానికి ఒక లక్ష 50 వేల ఎకరాలకు సాగునీరు అందించామని అని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి తమ చెత్త చాటాలని వీఆర్ఎస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ పార్టీ పదవులు అనుభవించి తమ స్వార్థం కోసం టిఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారికి ప్రజలే బుద్ధి చెప్తారని తెలిపారు. కాంగ్రెస్లో చేరిన వారందరూ టిఆర్ఎస్ లోకి రావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన తెలిపారు. కార్యకర్తలు ఎవరు ఆధారపడవద్దని గత పది సంవత్సరాల చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ గులాబీ జెండా ఎగరవేసే విధంగా కృషి చేయాలని కేంద్రంలో రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్న గ్రామాలలో సర్పంచ్ అధ్యక్షతన అభివృద్ధి కార్యక్రమాలు జరగాలని రాజ్యాంగం అనుగుణంగా లోబడే అభివృద్ధి పనులు జరుగుతాయని అధికార పార్టీకి ఓటు వేయాలని ప్రచారాన్ని తిప్పుకుంటారని ఆయన కోరారు. కడియం శ్రీహరి ఒక నయవంచకుడని నమ్మకద్రోహి అని టిఆర్ఎస్ పార్టీ ఓట్లతో గెలిచి కెసిఆర్ కు వెన్నుపోటు పొడిచారని ఆయన విమర్శించారు. ఇందిరమ్మ లబ్ధిదారుల నుండి లక్ష రూపాయలు వసూలు చేసుకుంటూ తను తన అనుచరులు దండుకుంటున్నారని ఆరోపించారు. ఉప ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఈసారి డిపాజిట్ దక్కకుండా ఓడించి పర్వతగిరి పంపించాలని ఆయన బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.



కడియం శ్రీహరి ఒక కట్లపాము: రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి

బి ఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి తనను గెలిపించిన కార్యకర్తలకు నియోజకవర్గ ప్రజలకు వెన్నుపోటు పొడిచి అధికార దాహం కోసం కాంగ్రెస్తో పార్టీలో చేరారని కడియం శ్రీహరి నయవంచనకు మారుపేరని కడియం ఒక కట్లపాము లాంటివాడని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్న స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించడానికి భయపడుతుందనిఆ భయమే స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ 50% గెలిచిందని మిగతా 50% పార్టీ కార్యకర్తల అండదండలతో గెలిచి జఫర్గడ్ కిలాపై గులాబీ జెండా ఎగరవేస్తామని ఆయన తెలిపారు. మన తాటికొండ రాజయ్య తనకు ఏ బాధ్యత ఇచ్చిన టిఆర్ఎస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. గణపురం నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీ విజయానికి పార్టీ కార్యకర్తలకు అన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లెపాటి జయపాల్ రెడ్డి, మాజీ రైతు బధు కోఆర్డినేటర్ శంకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజ్ కుమార్, యారా సోమిరెడ్డి, యూత్ అధ్యక్షులు మారపల్లి కర్ణాకర్, మాజీ కో ఆప్షన్ నెంబర్ నజీర్, మండల మహిళా అధ్యక్షురాలు గోలి కవిత, కార్యదర్శి రాధిక, కోత్వాల్ కుమార్, మేడిపల్లి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్, ఆయా గ్రామాల ముఖ్య కార్యకర్తలు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నెక్కొండలో టాస్క్ ఫోర్స్ దాడులు.. రేషన్ బియ్యం పట్టివేత



నెక్కొండ జూలై 15: నెక్కొండ పట్టణంలో ట్రాన్స్పోరట్స్ సివిల్ పోలీసులు సంయుక్తంగా జరిగిన దాడులలో అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యం పట్టుకున్నారు.టాస్క్ ఫోర్స్ మరియు నెక్కొండ పోలీస్, నెక్కొండ మండలంలోని చిరుధాన్యం కొనుగోలు కేంద్రంలో బియ్యం దందాను కొనసాగిస్తుండగా మంగళవారం టాస్క్ ఫోర్స్ సిఐ పవన్ టాస్క్ ఫోర్స్,నెక్కొండ ఎస్సై మహేందర్ సంయుక్తంగా మంగళవారం దాడులు నిర్వహించారు ఈ దాడులలో 3.5 లక్షల విలువైన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు పోలీసుల కథనం ప్రకారం..నెక్కొండ మండలంలోని చిరుధాన్యం కొనుగోలు వ్యాపారస్తుడు గోనెపల్లి జితేందర్ రెడ్డి 37 క్వింటాళ్ల రేషన్ బియ్యం ,28 క్వింటాళ్ల బ్రోకెన్ రైస్, ధరణి ట్రేడర్స్ కు చెందిన బోడ వెంకన 16 క్వింటాళ్ల బియ్యం ,50 క్వింటాళ్ల బ్రోకెన్ బియ్యం 3,43,200 విలువ ఉంటాయని ,వీటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బియ్యాన్ని డీసీఎం వ్యాన్ డ్రైవర్, యజమానిపైన కేసు నమోదు చేసి సీజ్ చేసి సంబంధిత సివిల్ సప్లై అధికారులకు అప్పగించి సంబంధిత వ్యాపారిపై కేసు నమోదు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది, నెక్కొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ధర్మారంలో నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

### గోదాసి చిన్న మిత్రమండలి ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### 35 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్స తో పాటు మందులు

### ఇస్తామన్న హాస్పిటల్ యాజమాన్యం



గీసుగొండ జులై 15 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ధర్మారంలో గోదాసి చిన్న మిత్ర మండలి ఆధ్వర్యంలో గణేష్ ఐ కేర్,ఎన్నారై ఇండో అమెరికా సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది.సుమారు 200 మంది ప్రజలు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనగా 35 మందికి కంటి ఆపరేషన్ లు చేయవలసి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు.35 మందిని హైదరాబాద్ కు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి తీసుకువెళ్లి, భోజన వసతి కల్పించి మరుసటి రోజున ఉచిత రవాణా సదుపాయంతో తిరిగి తీసుకురావడం జరుగుతుందని డాక్టర్ గణేష్ తెలిపారు.కంటి ఆపరేషన్ చేసిన తర్వాత అవసరమయ్యే మెడిసిన్ కూడా ఫ్రీగా ఇస్తామని ఆయన తెలిపారు.డాక్టర్ భారతి మాట్లాడుతూ దాదాపు 40 వేల విలువగల శాస్త్రచికిత్స ఫ్రీగా చేస్తున్నామని,ఈ కార్యక్రమాన్ని రాబోయే రోజుల్లో పేద ప్రజలు ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు కార్యక్రమంలో సహాయక సిబ్బంది స్వప్న, పూజ పాల్గొన్నారు.ఉచిత నేత్ర వైద్య శిబిరంలో వాలంటీర్లుగా పేద ప్రజలకు సహాయకారులుగా గోదాసి చిన్న, వీరేశం,బైకని శివ పవన్, శ్రీధర్ యాదవ్, పోల బోయిన భరత్ ముదిరాజ్, పర్ష మోహన్ గట్టికొప్పుల సునీల్ ,రాజ్ కుమార్,అనిల్ యాదవ్,నాగరాజు, లింగమూర్తి, రామ్మూర్తి, రవి, గండ్రాతి క్రాంతి పటేల్,కొత్తపల్లి రాజు ఉన్నారు.



## చల్వాయి గ్రామంలో సిసి కెమెరాలను ప్రారంభించిన పస్రా ఎస్ఐ కమలాకర్



గోవిందరావుపేట, జూలై 15 (మేజర్ న్యూస్ సూర్య): జిల్లా పోలీస్ యంత్రాంగం, పసరా ఎస్సై ఎస్సై కమలాకర్ సూచన మేరకు మండలం లోని చల్వాయి గ్రామంలో మంగళవారం సీసీ కెమెరాలను ఎస్సై అచ్చా కమలాకర్ ప్రారంభించారు. గ్రామంలోని పలువురు వ్యాపారులైన తాళ్ల సతీష్ క్లాత్ స్టోర్స్, మోడెం రమేష్ ఎలక్ట్రికల్ షాప్, బద్దం మల్లారెడ్డి కిరాణం షాపులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రారంభించిన అనంతరం ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ మండలంలో నేర నియం త్రణ కొరకు వ్యాపారస్తులు కెమెరాలు పెట్టుకోవాలని సూచించారు. ఇప్పటికే పదిసార్లు మార్చక సంఘం ఆధ్వర్యంలో సమావేశమై వ్యాపారులకు అవగాహన కల్పించిన వల్లే వ్యాపారులు ముందుకు వచ్చారని, మరి కొంతమంది షాపులో యజమానులు సైతం స్వచ్ఛం దంగా ముందుకు రావాలని కోరారు మొట్టమొదటగా వారి షాపు పరిస రాలు కనిపించేలా కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీ యమని, తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల దొంగతనాలు అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని, అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా నేత్రాలు పోలీసులకు సహకరిస్తాయని, తెలిపారు. చల్వాయి గ్రామంలో వ్యాపారస్తులందరూ తప్పకుండా తమ షాపుల ముందు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారస్తులు, యువత సహకరించాలని తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి విగ్రహం పై సర్ప విన్యాసం

### పాంచాలరాయ స్వామి ఆలయంలో ఘటన



గీసుగొండ జులై 15 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని శాయంపేట హవేలీలోని పురాతనమైన శ్రీపాంచాల రాయస్వామి ఆలయంలో సర్పం ప్రత్యక్షమై భక్తులను ఆశ్చర్యానికి గురిచేసింది.ఆలయం తూర్పు ప్రధాన ద్వారం నుండి లోపలకి వెళ్ళే మార్గంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహం శిరసుపై సర్పం కనువిందు చేసింది.అరగంట పాటు అక్కడే ఉందని,కొద్దిసేపటి తరువాత పాము కనిపెంచలేదని తెలిపారు.గతంలోను ఆలయం గర్భగుడిలోకి సర్పం వచ్చినట్లు ఆలయ అర్చకులు రామ్మూర్తి తెలిపారు.

## గాదరి భిక్షపతి ఆరోపణలు అవాస్తవాలు

### పంచాయతి కార్యదర్శి లకావత్ సంతోష్



స్టేషన్ ఘనపూర్, జులై 15,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం కోమటిగూడెం గ్రామపంచాయతి పరిధిలో మల్టీ పర్పస్ గా వాటర్ మెన్ గా విధులు నిర్వహించిన గాదరి భిక్షపతిని తనపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఆ గ్రామ పంచాయతి కార్యదర్శి లకావత్ సంతోష్ కుమార్ అన్నారు.మంగళవారం సంతోష్ కుమార్ మాట్లాడుతూ గాదరి భిక్షపతి గ్రామ పంచాయతీ సామగ్రి దొంగిలించడం వలన 10 జూన్ 2021 న ఆనాటి సర్పంచ్ అధ్యక్షతన వార్డు సభ్యుల సమక్షంలో గ్రామ పంచాయతీ మీటింగ్ ఏర్పాటు చేసి 14 జూన్ 2021 న దొంగిలించబడిన గ్రామపంచాయతి సామగ్రి గురించి చర్చించి గ్రామ ప్రజల సమక్షంలో భిక్షపతిని విధుల నుంచి తొలగించామని అదే రోజు నూతన మల్టీ పర్పస్ వర్కర్ గా గాదరి డానియేలు ను నియమించడం జరిగిందని తెలిపారు.6 ఆగస్టు 2021 న భిక్షపతి తన తప్పును ఒప్పుకుని మరల అటువంటి తప్పులు చేయనని అనగా అదేరోజు ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ సమావేశంలో 8500 జీతంలో సగం జీతం 4250 రూపాయలు భిక్షపతి మిగిలిన సగం జీతం 4250 రూపాయలు డానియేలు కు ఇచ్చే విధంగా తీర్మాణం చేసి భిక్షపతిని విధులలోకి తీసుకోవడం జరిగిందన్నారు.అయినా కూడా భిక్షపతి ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాలేదని విధులు సరిగా నిర్వహించక పోవడం,గ్రామ ప్రజలతో అసభ్యకరంగా మాట్లాడడం గ్రామంలో నల్లా రిపేరుకు డబ్బులు వసూలు చేయగా గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బిక్షపతిని మందలించగా తనను నోటికి వచ్చినట్లు అసభ్య పద జాలంతో తిట్టడం జరిగిందన్నారు.విధులు సరిగా నిర్వహించక పోవడంతో పాటు గేట్ వాల్స్ ఇతర సామగ్రి చోరీ చేయడం, వాటర్ సప్లై చేసే విషయంలో గ్రామ ప్రజలతో, గ్రామ పంచాయితీ సిబ్బందితో గొడవలు పడడం వల్ల 31 ఆగస్టు 2024 న స్పెషల్ ఆఫీసర్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ప్రజల సమక్షంలో భిక్షపతి ని విధుల నుంచి తొలగించడం జరిగిందన్నారు.అతనికి 6 నెలల జీతం 28,500 రూపాయలు చెల్లించడం జరిగిందని పంచాయతి కార్యదర్శి తెలియజేశారు.

## వికలాంగులకు 6 వేలు పెన్షన్ ఇవ్వాలి

### కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు చేయాలి

### ఎం ఆర్ పి ఎస్ ములుగు జిల్లా ఇన్చార్జి తడుగుల విజయ్, ఎం ఎస్ ఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు మడి పెల్లి శ్యామ్ బాబు మాదిగ



ములుగు టౌన్, జులై 15, (మేజర్ న్యూస్) : కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం వికలాంగులకు 6వేలు, వృద్దులు, వితంతువులు 4 వేలు పెన్షన్ ఇవ్వాలని ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు, ములుగు జిల్లా ఇన్చార్జి తడుగుల విజయ్, ఎం ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మడి పెల్లి శ్యామ్ బాబు మాదిగ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో మంగళవారం వి హెచ్ పి ఎస్ ములుగు జిల్లా అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు కోడారి సాంబయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయ్ మాదిగ, మడి పెల్లి శ్యామ్ బాబు మాదిగ మాట్లాడారు. వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల విషయంలో ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని, ఎన్నికల ముందు వికలాంగులకు పెన్షన్ పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత వారిని పట్టించుకోవడం లేదన్నారు. వికలాంగులను, ఆసరా పెన్షన్ దారులను ఏకం చేసి ఆగస్టు 13న ఎల్బి స్టేడియంలో లక్షలాది మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు, ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కన్నాయి గూడెం మండల ఇన్చార్జి నెమలి నర్సయ్య మాదిగ, వి హెచ్ పి ఎస్ ములుగు జిల్లా కార్యదర్శి బొచ్చు శ్రీనివాస్, యాంపాటి శ్రీనివాస్ రెడ్డి, వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు శంభేజి సుజాత, అల్లపి రవి, చిగురు దేవేందర్, లక్ష్మి, పొన్నాల కౌసల్య, వెంకటేష్ మాదిగ, సమావేశంలో వికలాంగులకు మద్దతుగా నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నక్క రాజు పాల్గొన్నారు.

## డిజిటల్ స్క్రీన్ ద్వారా అవగాహన



పర్వతగిరి (జూలై 15 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండలంలోని అంబేద్కర్ సెంటర్లో డిజిటల్ స్క్రీన్ ద్వారా అవగాహన సదస్సును సిఐ రాజగోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వాడడం ద్వారా వచ్చే అనర్థాలను ప్రజలందరికీ వివరించారు. గంజాయి పెంచడం చట్టరీత్యా నేరం అదేవిధంగా డ్రగ్స్ వాడడం వల్ల వచ్చే అనర్థాల ను యువతకు వివరించారు . ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా ఉద్యమాలు ఉంటాయి

### ఉద్యమాల నిర్మాణమే దోపిడి నివారణకు మార్గం

### పాలకుల విధానాలతో పెరుగుతున్న అసమానతలు

### ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి

### మద్దికాయల అశోక్ ఓంకార్

### కామ్రేడ్ సాగర్,రామస్వామి నాయకత్వంలో ఎంసిపిఐ(యు)

### చేరిన వందలాదిమంది కార్యకర్తలు, ప్రజలు



గీసుగొండ జులై 15 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుల విధానాలతో ప్రజల మధ్యన అసమానతలు పెరిగి దోపిడీకి గురవుతున్నారని అందుకు ప్రత్యామ్నాయంగా ఎర్రజెండా ప్రజా ఉద్యమాల నిర్మాణమే ఏకైక పరిష్కారమని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు.మంగళవారం కామ్రేడ్ మాలోత్ సాగర్, కామ్రేడ్ ముక్కెర రామస్వామి ఆధ్వర్యంలో సుమారు వెయ్యి కుటుంబాల కార్యకర్తలు ప్రజలు ఎంసిపిఐ(యు) పార్టీలో జాతీయ రాష్ట్ర జిల్లా కార్యదర్శులు మద్ది కాయల అశోక్ ఓంకార్ గాదగోని రవి పెద్దారపు రమేష్ ల సమక్షంలో చేరారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన శంభునిపేటలోని ఆర్ఆర్ గార్డెన్లో జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మద్ది కాయల అశోక్ ఓంకార్ ప్రసంగిస్తూ కమ్యూనిస్టులను,ప్రజా ఉద్యమాలను బలహీనపర్చాలని పాలకులు అన్ని విధాల కుట్రలు చేస్తున్నారని నిర్బంధాలను ప్రయోగించి కుట్ర కేసులు పెడుతున్నారని అయినా సమాజంలో దోపిడి ఉన్నంతకాలం ఎర్రజెండా ఉద్యమాలు ఉంటాయని, ఎంత అణగదొక్కితే అంతకు రెట్టింపు స్థితిలో బలపడతాయని అన్నారు.దోపిడి వర్గాలకు ఉన్న ఐక్యత కమ్యూనిస్టుల మధ్యన లేకపోవడం పాలకులకు ఒక వరంగా మారింది అన్నారు. సమాజంలోని సంపద అందరికీ సమానంగా దక్కేలా శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా కమ్యూనిస్టులు సామాజిక తరగతులు ప్రజా సంఘాలు ఐక్యంగా ప్రజా ఉద్యమాలను నిర్మిస్తే తప్ప ప్రత్యామ్నాయంగా లభించదని,ఈ క్రమంలో ఎంసిపిఐ(యు) కమ్యూనిస్టులు ఐక్యతకు శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నదని కార్యకర్తల్లో బలహీనతలను లోటుపాట్లను సరిచేసి సరైన దృక్పథంతో ముందుకు సాగుతుందని తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ



ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన పార్టీలు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలపై భారాలు వేయడమే పనిగా పనిచేస్తున్నాయని ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రభుత్వ భూములకు సైతం పట్టాలు ఇండ్లు కనీస సౌకర్యాలు కల్పించకుండా తమ స్వార్థ ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా పోరాటాలే పేద ప్రజల సమస్యలు పరిష్కారం చూపాయని అన్నారు. పార్టీలో చేరిన నాయకులు మాలోత్ సాగర్ ముక్కెర రామస్వామిలు మాట్లాడుతూ తమ ప్రజా ఉద్యమ జీవితంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్న కడవరకు ఎర్రజెండా నీడన నిలవాలని నీతిగా నిజాయితీగా ఆచరణకు నిలబడే సిద్ధాంత విలువలతో పనిచేస్తున్న ఓంకార్ గారి స్థాపించిన ఎంసిపిఐ(యు) లో చేరడం మాకు గర్వకారణంగా ఉందని గతంలో పనిచేసిన ఉద్యమంలో సర్వశక్తులు వడ్డీ ఎన్నో నిర్బంధాలను తట్టుకొని కేసులో పాలై నిబద్ధతతో పనిచేసిన గుర్తించకుండా కొంతమంది వ్యక్తులు తమ సుప్రయోజనాల కోసం బలి పశువులను చేశారని తెలిపారు.నీతి నిజాయితీలులతో కూడిన పార్టీలో చేరుతున్నందుకు మమ్మల్ని సాదరంగా ఆహ్వానించినందుకు పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ప్రజా ఉద్యమాల నిర్మాణానికి తమ వంతు భాగస్వామ్యాన్ని అందిస్తామని తెలిపారు.పార్టీలో చేరిన ముఖ్య నాయకులు మాలోత్ ప్రత్యూష గణిపాక ఓదేలు,మహమ్మద్ అబ్బు, తాటికాయల రత్నం,సింగారపు దాసు,మాధవి మీరు,నిసా రామస్వామి, రమేష్,లక్ష్మణ్,ఆశా బేగం,అనిల్,సుభాష్,కుమార్,కోటేశ్వర్, యాకయ్య, బాబు,రాజు,రఘుపతి, స్వప్న కళ, లావణ్య, రేణుక,ముంతాజ్,ఉమాదేవి తోపాటు వెయ్యి మంది చేరారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకత్వం వల్లపు ఉపేందర్ రెడ్డి గోనె కుమారస్వామి,ఎన్ రెడ్డి హంసారెడ్డి, మంద రవి,నర్ర ప్రతాప్,కన్నం వెంకన్న, వంగల రాగసుద,కనకం సంధ్య,మాస్ సావిత్రి,గడ్డం నాగార్జున,కర్ర రాజిరెడ్డి, సుంచు జగదీశ్వర్,నాగెల్లి కొమురయ్య, కొత్తకొండ రాజమౌళి,మహమ్మద్ ఇస్మాయిల్ లతోపాటు జిల్లా కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యాలు తప్పవు

### టేకుమట్ల ఎస్ ఐ దాసరి సుధాకర్

టేకుమట్ల జూలై 15 మేజర్ న్యూస్ సూర్య : ఇందిరమ్మ పథకము ద్వారా మంజూరైన ఇండ్ల నిర్మాణానికి ఇసుక తరలింపులో నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టం పరిధిలో కఠిన చర్యలు తప్పవని టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో భూపాలపల్లి నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు ఇసుక విక్రయాలు చేయాలని టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్ అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం లో టేకుమట్ల, కాల్వపల్లి, మొగుళ్లపల్లి ఇసుక రీచ్ లకు మాత్రమే ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని ఈ మూడు రీచ్ ల నుండే ఇసుకను నియోజకవర్గ వ్యాప్తంగా తరలించుకోవాలని, ఇసుక దుర్వినియోగం కావద్దనే లక్ష్యంతో ప్రభుత్వానికి ఎలాంటి సుంకం చెల్లించకుండా ఇసుక ట్రాక్టర్ యజమానులు నేరుగా ప్రజలకు ఇందిరమ్మ గృహ అవసరాలకు జిల్లా కలెక్టర్ చేయాలని ఎస్ఐ దాసరి సుధాకర్ సూచించారు. ప్రభుత్వ సెలవు దినాలలో ఇసుక రవాణా అవకాశం లేదని ఆయన అన్నారు నియోజకవర్గంలోని గోరికొత్తపల్లి మండల పరిధిలోని



గ్రామాలకు 3500 చొప్పున, రేగొండ మండలానికి 3000 చిట్యాల మండలానికి 1700, భూపాలపల్లి మండలానికి 3000, ఘనపూర్ మండలానికి 3000, టేకుమట్ల మండలానికి 1500 మొగుళ్లపల్లి మండలానికి 1500 శాయంపేట మండలానికి 4000 రూపాయల నిర్ణయించడం జరిగిందని, పైన నిర్దేశించిన రేట్లు ఎవరైనా అధికమిస్తే ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తే వారిపై చట్టారీత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మూడు ఇసుక రీచ్ లో కాకుండా వేరే ప్రాంతాల నుండి ఇసుక తీస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, వాటి వ్యక్తులపై మొదటి తప్పక 25 వేల జరిమానా రెండవ దంపక 50 వేలు జరిమానా, కోర్టులో డిపాజిట్ చేసి చర్యలు తీసుకోబడును అని భూపాలపల్లి నియోజకవర్గం దాటి ఇసుక తరలిస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఎస్ఐ సుధాకర్ అన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారించాలి,సీపీఎస్ రద్దుచేయాలి

### టీఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి యాకుబ్ డిమాండ్

డోర్నకల్ జూలై 15: మేజర్ న్యూస్ (సూర్య)ఉపాధ్యాయుల సమస్యపరిష్కరించి తక్షణమే పిఆర్సి ప్రకటించాలని మరియు సిపిఎస్ రద్దు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం డోర్నకల్ మండలంలోని జడ్పీ.హెచ్.ఎస్ ముల్కలపల్లి,పెరుమాండ్లసంకీస, చిలుకోడు మోడల్ స్కూల్ మండలంలోని వివిధ పాఠశాలలో టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గోని వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ఉద్యోగ,ఉపాధ్యాయుల సిపిఎస్ రద్దు చేయాలన్నారు.పాత పెన్షన్ విధానం అమలు చేసి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన కోరారు.ఉపాధ్యాయులు ఎంతో వ్యయ ప్రయాసలకు లోనై చేసిన కులగనణకుసంబంధించిన రెమ్యూనేషన్ ఇప్పట వరకు చెల్లించలేదని వారికి కనీసం అటెండెన్స్ సర్టిఫికెట్ ఇవ్వడంలో కూడా జాప్యం జరిగిందన్నారు తక్షణమే సమస్య పరిష్కారం కానట్లయితే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలోనికి సిద్ధంగా హెచ్చరిం చారు. ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు వెంటనే చేపట్టాలని పారదర్శకంగా ఉపాధ్యాయ రేషనలైజేషన్ ఉండాలని సింగిల్ స్కూల్ వ్యవస్థను రూపుమాపా లన్నా రు, సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడిని నియమించా లన్నారు. కేజీబీవీ మోడల్ స్కూలు ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని వారికీ మొదటి తారీకునే వారి వేతనాలు అందించాలన్నారు ఎన్నోఏళ్లుగా వారికి 010 ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సమస్యలుపరిష్కారం కానట్లయితే యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వివేక్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్ , శివ ప్రసాద్,రాముడు సీతారామారావు, లక్ష్మి ప్రసాద్ సోమన బోయిన.శ్రీనివాస్ శంకర్,శ్రీనివాస్అమీన్, రామకృష్ణ, వరలక్ష్మి , చంద్రశేఖర్,అజయ్ సింగ్ , తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలుశాంతమ్మ పార్థివదేహానికి నివాళులుఅర్పించిననాయకులు శాంతమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినఆకుతోట సతీష్......



నెల్లికుదురు జూలై15 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని మేచరాజుపల్లిపెద్ద తండా గ్రామపంచాయతీలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలుబాదావత్ శాంతమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందిన విషయం తెలుసుకొని డిసిపి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ఆకుతోట సతీష్ శాంతమ్మ మృతదేహాన్ని సందర్శించి,పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయాన్ని అందించారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వారివెంట గ్రామపార్టీ అధ్యక్షులు వీరన్న నాయక్,మధు,శివలాల్,జంగా వంశీ,శ్రీను,రాజునాయక్,రమేష్,శ్రీనివాస్,సురేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు


# ఆదర్శపాఠశాల ఉపాధ్యాయులకు 010 పద్దు క్రింద వేతనాలు చెల్లించాలి




### టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత

నెల్లికుదురు జూలై 15 మేజర్ న్యూస్(సూర్య) ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు010పద్దు తోవేతనాలు చెల్లించాలనిటిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత అన్నారు.మంగళవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో పాఠశాలల సందర్శన సమస్యలసేకరణకార్యక్రమంలోభాగంగామండలంలోని వివిధ పాఠశాలలు సందర్శించనైనది. ప్రభుత్వ మోడల్ స్కూల్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కవిత మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలోపనిచేసే ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ లలో ఇప్పటివరకు 40 మంది ఉపాధ్యాయులు చనిపోయినప్పటికీ కారుణ్య నియామకం వర్తింప చేయకపోవడం వల్ల వారి కుటుంబాలు రోడ్డునపడ్డాయనిఆవేదనవ్యక్తంచేశారు. తక్షణమే కారుణ్యనియామక ప్రక్రియనువారికి వర్తింపచేయాలనికోరారు.పాఠశాలలోపనిచేసే ఉపాధ్యాయులు అనేక రకాల వ్యాధులతో ఇబ్బంది పడుతూ ఆర్థికంగా నష్టపోతున్నప్పటికీ వారికి హెల్త్ కార్డు రియంబర్స్మెంట్ సౌకర్యం లేదని ఆ సౌకర్యాన్ని వెంటనేకల్పించిఆదుకోవాలని కోరారు. హిందీ పండిట్ పోస్ట్ కు సంబంధించి పిజిటి హిందీ పోస్ట్ ను, అదనంగా సైన్స్ టీజీటీ పోస్టు మంజూరు చేసి విద్యార్థులకునాణ్యమైన విద్య అందించడానికి కృషిచేయాలని, ప్రభుత్వం,విద్యాశాఖ స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్, జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్, మండల అధ్యక్షులు వై.యాకయ్య, శ్రీరాం ప్రవీణ్ కుమార్, సంపత్, కరుణాకర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తపస్ సభ్యత్వంతో జాతీయ వాదం బలోపేతం..



కేసముద్రం,జూలై 15 :తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్ ) కేసముద్రం మండలం లోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయలు తపస్ లో సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో తపస్ మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయున గోపికృష్ణ మాట్లాడుతూ..

జాతీయ స్థాయిలో ఏబీఆర్ఎస్ఎం (అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షణిక్ మహా సంఘ్ )కు అనుబంధంగా మన రాష్ట్రంలో టీపీయుఎస్ పేరుతో గల ఉపాధ్యాయ సంఘం అని,ఈ సంఘ సభ్యులు విద్యార్థుల్లో జాతీయ భావం,దేశభక్తి పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక ఉపాధ్యాయ సంఘం తపస్ అని , అందులో సభ్యత్వం తీసుకోవడమంటే జాతీయ వాదాన్ని బలపరచడమేనని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు రాగి సోమనర్సయాచారి , వోమ సంతోష్, కేసముద్రం,ఇనుగుర్తి మండల అధ్యక్షులు మండల్ రాజు,సామల రమేష్ లు పాల్గొన్నారు.

### పెండింగ్లోఉన్నడిఏ లను ప్రకటించి ,పిఆర్సిలను అమలు చేయాలి

### డి టి ఎఫ్ మండల అధ్యక్షులు మండల రాజు

### డిటిఎఫ్ మండల శాఖ సభ్యత్వంలో 25 మంది ఉపాధ్యాయుల చేరిక......



నెల్లికుదురు జులై 15 మేజర్ న్యూస్(సూర్య) పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే చెల్లించి పిఆర్సి లను అమలు పరచాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షులు మండలరాజు అన్నారు.మంగళవారండి టి ఎఫ్ మండల శాఖ సభ్యత్వ నమోదు లో భాగంగా మండలంలోని మేచరాజుపల్లిపాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో సందర్శించి 25 మంది ఉపాధ్యాయులను డిటిఎఫ్ సంఘంలో చేర్చడం జరిగింది. అనంతరంజిల్లా కౌన్సిలర్ యాదగిరి తో కలిసిరాజు మాట్లాడుతూ పాఠశాలలో ప్రారంభమై నెల రోజులు గడిచినఇంతవరకు మండలంలోని ఉపాధ్యాయులకొరతఉన్న పాఠశాలలకుఉపాధ్యాయులను సర్దుబాటుచేయకపోవడంవల్లప్రభుత్వ పాఠశాలలోచదువుతున్న బడుగు బలహీనవర్గాల పిల్లలవిద్యాభ్యాసం కుంటుపడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.కాంట్రిబ్యూటరీ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని అన్నారు.మండలవిద్యాశాఖ అధికారి రాందాస్ ని ఉపాధ్యాయులనుసర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు.317 జీవో బాధితులకు న్యాయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుధాకర్, కార్యదర్శి దేవేందర్ తదితరులు ఉన్నారు.

## పాఠశాలకు జీబ్రానిక్స్ సౌండ్ సిస్టం అందజేత...



మహబూబాబాద్ జులై 15 మేజర్ న్యూస్ (సూర్య)జెడ్ పి హెచ్ ఎస్ మాధవాపురం పాఠశాలకు 15000 విలువైన జీబ్రానిక్స్ సౌండ్ సిస్టంను పి ఆర్ టి యు టి ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ బహుకరించి, ప్రారంభించారు. బహుమతిని అందుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.స్నేహలత మాట్లాడుతూ పాఠశాలలో సంస్కృత కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుందని,దాత బద్రి నారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నాగయ్య, పరమాత్మ చారి, బాపురెడ్డి, సుజాత, సౌభాగ్య, హైమావతి, మమత, పాఠశాల ఆత్మ కమిటీ చైర్ పర్సన్ తోడుసు వీరలక్ష్మి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణా తరగతులు...









మహబూబాబాద్ జులై 15 మేజర్ న్యూస్ (సూర్య)స్థానిక ఆదర్శ మోడల్ పాఠశాలలో రెండు రోజుల నుంచి నిర్వహించబడుతున్న అటల్ టింకరింగ్ ల్యాబ్ శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆర్పిలుగా వ్యవహరించిన శంషాద్,అజయ్, సందీప్ లు 3డి ప్రింటింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐ ఓ టి),డి ఐ వై కిట్స్ ఉపయోగించుట, బేసిక్ ఎలక్ట్రానిక్ సర్క్యూట్స్, మెకానికల్ టూల్స్, డ్రోన్ కెమెరాల పనితీరుని హాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్ ద్వారా ఉపాధ్యాయులతో చేయించారు. ఈ ముగింపు సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి బి. అప్పారావు మాట్లాడుతూ 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు కనీసం వారానికి ఒక పీరియడ్ అటల్ టింకరింగ్ ల్యాబ్ ఉండేలా టైం టేబుల్ లో ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు ప్రయోగాత్మక అభిరుచిని, ఆలోచనలను కలగజేయాలని తద్వారా వారు అకాడమిక్ లలో సామర్థ్యాల్ని పెంచుకుంటారని, నూతనంగా విద్యారంగంలో వచ్చే మార్పులని అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందజేసి వారి భావి జీవితాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఒక పునాది లాగా ఉపయోగపడేలా చూడాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంపిక చేయబడిన 15 పి ఎం శ్రీ పాఠశాలల నుంచి 45 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నవ్వు ఆరోగ్యానికి దివ్య ఔషధం



జనగామ జిల్లా ప్రతినిధి జూలై 15. (సూర్య):-మానవులు సహజసిద్ధంగా నవ్వే ప్రక్రియ ఆరోగ్యానికి దివ్య ఔషదంగా పని చేస్తుందని జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు జి.కృష్ణ అన్నారు.మంగళవారం జనగామ గణేష్ వాడలో జరిగిన "హాస్యపు జల్లులు కవులు కళాకారుల పాత్ర " అనే అంశంపై ఇష్టా గోష్టి నిర్వహించారు. కవి పొట్టబత్తిని భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఉరుకుల పరుగుల జీవన పయనంలో ప్రజలు ఆరోగ్యంపై దృష్టి పెట్టలేకపోతున్నారని ఆయన అన్నారు.మానసిక ఉల్లాసానికి,ఉత్సాహానికి నవ్వు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సామాజిక చైతన్యానికి సాహిత్యాన్ని సృజిస్తున్న కవులు హాస్యాన్ని పండించే కడుపుబ్బ నవ్వించే హాస్యంపై కవితలు, పాటలు రాయాలని కోరారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న కవులు హాస్యఛలోక్తులు విసిరి నవ్వుల హరివిల్లుగా వేదికను మార్చారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, అభినందన కల్చరల్ సొసైటీ అయిలా సొమనర్సింహచారి, జె ఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో చిలుమోజు సాయికిరణ్, తెలంగాణ గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్ కుమార్, వర్కింగ్ కమిటీ మెంబర్స్ డాక్టర్ వేముల సదానందం, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శాకంబరిగా బాలాజీ నగర్ రేణుక ఎల్లమ్మ



జనగామ జిల్లా ప్రతినిధి.జులై 15(సూర్య):-జనగామ పట్టణం మూడో వార్డు పరిధిలో ఉన్న బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ఆషాడమాసం పురస్కరించుకొని వైభవోపేతంగా ఉత్సవాలు జరిగాయి.అమ్మవారు శాకంబరి అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారు.వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో అమ్మవారిని అలంకరించారు. కాలనీలోని మహిళా భక్తులు బోనాలతో ర్యాలీగా ఆలయానికి చేరుకొని ప్రదక్షిణలు చేశారు. అమ్మవారికి జలకడవడలతో కలశాలతో అభిషేకాలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, అందరు పిల్లాపాపలతో చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కాలనీ పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యతోపాటు సౌకర్యాలు అందుతాయి

### .మండల విద్యాశాఖ అధికారి రాందాస్

### వివిధ పాఠశాలలకు ఏకరూప దుస్తులతో పాటు నోటుబుక్కుల పంపిణీ.



నెల్లికుదురు జులై 15 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యతో పాటుగా సకల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయనిమండల విద్యాశాఖ అధికారి రామదాసు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలోవివిధ పాఠశాలలకు యూనిఫామ్ క్లాతులనుప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులను పంపిణీ చేశారు.ఆంధ్ర వాళ్ళ మాట్లాడుతూపాఠశాల ప్రారంభం నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు,నోటుబుక్కులను ఆరు నుండి పదవ తరగతి వరకు పంపిణీ చేయడం జరిగిందని,ప్రస్తుతం ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికరమైనమధ్యాహ్న భోజనం, ఏకరావదుస్తులుసౌకర్యాలుఅందుబాటులో ఉన్నాయని,ప్రైవేటు పాఠశాలలకు మక్కువ చూపకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులుఎస్ఎంసి కోఆర్డినేటర్ సుధాకర్,కంప్యూటర్ ఆపరేటర్ ఉపేందర్,సిఆర్పిలు భాస్కరరావు,జే కవిత వీరస్వామి,కవిత,మెసెంజర్ యాకయ్య పాల్గొన్నారు.

## కృత్యాధార బోధనతో విద్యార్థులలోనేర్చుకోవాలనే ఆసక్తి పెరుగుతుంది



### సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు భారతదేశ భౌగోళికస్వరూపాలపై ప్రాజెక్టు రూపకల్పన.......

నెల్లికుదురు జులై14 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులకు కృత్యాధార బోధనతో విద్యార్థులలో నేర్చుకోవాలని ఆసక్తి పెరిగుతుందని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలఆవరణలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులకు భారతదేశ భౌగోళిక స్వరూపాలపై ప్రాజెక్టురూపకల్పన చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సిసిఈ విద్యా విధానానికి అనుగుణంగావిద్యార్థులుదేశంలోగలనైసర్గికస్వరూపాలైనహిమాలయాలు,ఎడారలు,పీఠభూములు,గంగసింధు నదులు మైదానాలు,ద్వీపకల్పాలు పరివాహక ప్రాంతాలను మట్టి,గులకరాళ్లు, ఇసుకతో ఏర్పాటుచేసివిద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించామనిఅన్నారు.విద్యార్థులకు పుస్తకాలలో చదవడం కన్నా ఇటువంటి కృత్యాలతో ఎక్కువ కాలం గుర్తుండి పోతుందని అన్నారు.కృత్యాధార రూపకల్పనతోవిద్యార్థులకు వివరించినందుకుప్రిన్సిపాల్ ఉపేందర్ రావ్ అభినందించారు.ఈ కార్యక్రమంలోసాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు టి.సతీష్,ఎండి.నూరుద్దీన్,బి దేవేందర్ తదితరులు ఉన్నారు.

## జనగామ వ్యవసాయ మార్కెట్ అభివృద్దే పాలకవర్గ లక్ష్యం.



### రైతులకు నిరంతరం సేవ చేయడం ప్రధాన లక్ష్యం

జనగామ టౌన్ జులై 15.మేజర్ (న్యూస్ )సూర్య , జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశ ప్రధాన ఎజెండాలునూతన కార్యాలయ భవనం నందు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడం గురించి కొత్త కవర్షెడ్ నిర్మాణం యొక్క మిగిలిన నిర్మాణం చేపట్టుట గురించి మార్కెట్ యార్డ్ నందు నూతన మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టుట గురించి కొత్త కార్యాలయం చుట్టూ సిసి నిర్మాణం చేపట్టుట గురించి మార్కెట్ యార్డ్ లో రోడ్ల నిర్మాణం చేపట్ట గురించి మార్కెట్ యార్డ్ లో మురికి కాలువల మరమ్మత్తులు మరియు నిర్మాణం చేపట్ట గురించి మార్కెట్ యార్డ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి మరియు పలు అంశాలు చర్చించడం జరిగింది. బనుక శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ నూతన కార్యదర్శి జీవన్ సన్మానం చేయడం జరిగింది మరియు మార్కెట్లో ఖరీదు లైసెన్స్ పొందిన అతని నూతన లైసెన్స్ ఇచ్చి సన్మానం చేయడం జరిగింది.

అదేవిధంగా ఈ ప్రజా ప్రభుత్వంలో జనగామ వ్యవసాయ మార్కెట్ యాడ్ మరియు కార్యాలయం అభివృద్ధిలో నిరంతరం మేము పనిచేస్తూ జనగామ రైతులకు మరియు మార్కెట్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జి.జీవన్ , ఏఎంసీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివ ),ఏఎంసీ డైరెక్టర్లు బుట్ రెడ్డి శ్రీలత రెడ్డి, నామాల శ్రీనివాస్, బానోత్ బన్సీ నాయక్,బొట్ల నర్సింగరావు, నీలం మోహన్,నాగ బండి రవీందర్, తోటకూరి రమేష్ యాదవ్, శీలం కొండల్ రెడ్డి ,వనపర్తి శ్రీనివాస్, బంద కుమారి ,ఎండి బాష్మియా, వర్ష సిద్దేశ్ మరియు మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నర్సంపేట జూలై 15 మేజర్ (న్యూస్ )సూర్య పట్టణానికి చెందిన కొల్లూరి రాజు, భరత్ తండ్రి కొల్లూరి లక్ష్మణ్ అనారోగ్యం తో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, 14 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, శ్రీరామోజు మురళి, డిష్ బాబా, కొల్లూరి రాజు(పెద్ద), కోమండ్ల గణేష్, కొండోజు చరణ్, కొండోజు కార్తీక్, కర్ణాకర్( కొత్తిమీర), పైండ్ల రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

## బీసీల 42% రిజర్వేషన్ ల పై తెలంగాణ బిజెపి స్పష్టత ఇవ్వాలి... షెడ్యూల్ 9 లో 42% బీసీ బిల్లును పెట్టి పార్లమెంట్లో ఆమోదించాలి... పెరుగు కుమార్...





మహబూబాబాద్ జులై 15 మేజర్ న్యూస్ (సూర్య) బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపిన అనంతరం కలెక్టర్ కార్యాలయ ఏవో పవన్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి మహబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ తెలంగాణ లో ఉన్న బిజెపి పార్టీ నేతలు బీసీల 42% రిజర్వేషన్లపై తల ఒక మాట మాట్లాడుతూ బీసీలను తక్కువ చూపు చూస్తున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర బిజెపి పార్టీ కేంద్రానికి మోడీ దగ్గరికి వెళ్లి బీసీ 42 శాతం రిజర్వేషన్లు అమలుపరిచే విధంగా చేయలేకపోతే బిజెపి ప్రజా ప్రతినిధుల ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. తెలంగాణ అసెంబ్లీ లో చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ 9 లో చేర్చి అమలు చేయాలనీ, కేంద్ర ప్రభుత్వం 2019 సంవత్సరంలో అగ్రవర్ణాల పేదల కోసం అంటూ 13 వ రాజ్యాంగ సవరణ చేసి పది శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి పార్లమెంట్లో బిల్లు తెచ్చి రిజర్వేషన్లు అమలు చేస్తున్న విధంగా 2020 సంవత్సరంలో కుల జన గణన చేసి దామాషా ప్రకారం బీసీలకు 50% విద్యా, ఉద్యోగ చట్ట సభలలో రిజర్వేషన్లు అమలు చేయడానికి రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. బీసీలకు కేంద్ర కేబినెట్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి 20 లక్షల కోట్ల బడ్జెట్ను కేటాయించాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద బీసీలకు,దళితులకు పక్కా ఇల్లు నిర్మాణానికి 10 లక్షల రూపాయలు కేటాయించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. విద్య హక్కు చట్టం ప్రకారం బీసీ పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్యను అందుబాటులోకి తేవాలన్నారు. కార్పొరేట్ పాఠశాల,కళాశాల, యూనివర్సిటీలలో వీరందరికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే ఫీజులు చెల్లించే విధంగా ఈ పార్లమెంటు సమావేశంలోనే చట్ట సవరణ చేయాలనీ, బీసీల ఆర్థిక అభివృద్ధికి చేతివృత్తుల వారికి చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పడానికి చిరు, మధ్యతరహా వ్యాపారాలకు ఐదు లక్షల నుండి కోటి రూపాయల వరకు 50% సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని, అందుకు బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం గ్యారంటీగా ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి హక్కుల సాధన సమితి నేతలు రేషపల్లి నవీన్, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, జలగం ప్రవీణ్, తోట రమేష్, కుర్మాచలం శివ, మంద శ్రీను, నిధిగొండ సత్యం పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం





సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి.

జనగామ జిల్లా ప్రతినిధి. జులై 15(సూర్య):-ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయినాయని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మంగళవారం రోజున రెండవ రోజు జరిగిన పార్టీ సభ్యుల శిక్షణ తరగతుల్లో జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ కార్యక్రమానికి అధ్యక్ష వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజలను ఆదుకోవడంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం అమలు చేసేదానిలో విఫలమైన ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ముఖ్యంగా నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై భారాలు వేసి ఉపాధి లేకుండా కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా విధానాలు అవలంబిస్తూ కార్మికులకు కష్టజీవులకు ఉపాధి లేకుండా చేస్తున్నారు అని అన్నారు. ధరలు పెంచడంతోపాటు నిరుద్యోగం పెంచి పోషిస్తూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రావితీకరణ చేస్తూ దళితులు ఆదివాసులు మహిళలు కార్మిక వర్గంపై దాడి చేస్తూ హక్కులను కాలరాస్తున్నారు ఆపరేషన్ కగారు పేరుతో అమాయక గిరిజనులను చంపుతున్నారు మహిళలకు రక్షణ లేదు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సీసాలో పాత సారాలాగా పరిపాలన కొనసాగిస్తుంది అమలు చేస్తారని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అమల్లో కాలయాపన చేస్తూ అనర్హుల పేరుతో లబ్ధిదారులకు పేదలకు అన్యాయం చేస్తున్నారు వ్యవసాయ రంగాన్ని పట్టించుకోవడం లేదు వెనకబడ్డ ప్రాంతాల్లో ప్రాజెక్టులు పూర్తి చేసేదానికోసం కృషి చేయడం లేదు విద్యా వైద్య రంగా సమస్యలు పరిష్కారం చేయడం లేదు ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ కార్యకర్తలకే ఇచ్చుకుంటున్నారు ముఖ్యంగా జనగామ మున్సిపాలిటీలో సమగ్రంగా అభివృద్ధి చేసేదాంట్లో అధికార పార్టీ పాలక యంత్రాంగం విఫలమైన కారణంగా జనగామ పట్టణంలో అనేక సమస్యలు పేర్కపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కావున వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని పట్టణంలో మొత్తం సిసి రోడ్లు వేయాలని పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని దోమల మందును కొట్టాలని రంగప్ప చెరువును 12గ కేంద్రంగా చేయాలని జనగామ పట్టణం ఉన్న స్మశాన వాటికలను మౌలిక వసతులు కల్పించాలని బాణాపురంలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని మూడో విడత లబ్ధిదారులకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పింకేష్ కుమార్ స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న సందర్భంగా కుర్చీని వదిలి వార్డులలో పర్యటించాలని అన్నారు .

ుస్పెషలాఫీసర్ పింకేష్. ప్రత్యేకమైనటువంటి డ్రైవిచ్చి జనగామ పట్టణాన్ని అభివృద్ధి పనులు నడిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి బోట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్ ఎండి అజారుద్దీన్ పుతుకనూరి ఉపేందర్ పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య కళ్యాణం లింగం పల్లెల లలిత పందిళ్ళ కళ్యాణి బోట్ల శ్రావణ్ బూడిది ప్రశాంత్ పాముకుంట్ల చందు శాఖ కార్యదర్శిలు ముష్పట్ల జయ ఎండి గౌసియా ఎర్ర రజిత కొన్ని శాంత తేరాల అందాలు అబ్రహం లింకన్ తిమోతి అంజమ్మ గుండె మల్లేష్ రాగల అంజయ్య కచ గల వెంకటేష్ మాదాసి సుధాకర్ ఉపేందర్ బాలస్వామి బండ రమాదేవి సమ్మక్క సుగుణ స్వప్న సునీత మానస పారిజాత కంతి అంజయ్య సంపత్ తదితరులు పాల్గొన్నారు

# జనగామ జిల్లా కేంద్రంలో టిడిపి సంస్థాగత ఎన్నికలు



జనగామ జిల్లా ప్రతినిధి జులై 15.(సూర్య):- తెలంగాణ తెలుగుదేశం పార్టీ సంస్థ గత ఎన్నికలలో భాగంగా జనగామ జిల్లా జనగామ నియోజకవర్గ కేంద్రంలో స్థానిక 30వ వార్డు సంస్థాగత ఎన్నికలకు మెంటే నర్సింగరావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పరిశీలకులు జేరిపోతుల కుమార్ విచ్చేసి వారి పర్యవేక్షణలో స్థానిక 30వ వాడు వార్డు నూతన కమిటీ వేయడం జరిగింది. అధ్యక్షుడు పాలమాకుల కుమార్,ఉపాధ్యక్షులు ఎండి అబ్బాస్, ప్రధాన కార్యదర్శి నమిలి నరేందర్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా బొల్లం బాబురావు, ఇరుసం నరసింహులు పొద్దుటూరి సునీల్ కాంత్ కార్యదర్శులుగా మిద్దపాక పార్వతి పులి పవన్, కోశాధికారిబొట్ల ఐలయ్య,ను పార్టీ కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో బండ్ల నర్సింహులు బొట్ల నర్సింహులు బొట్ల కృష్ణ గ్యార సత్తయ్య తదితరులు పాల్గొన్నారు నూతన కమిటీకి జేరుపోతుల కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## తల్లిని కోల్పోయిన చిన్నారులకు అండగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్



పాలకుర్తి జూలై 15 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం లోని వావిలాల గ్రామానికి చెందిన పాము సునీత అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ పరామర్శించి ట్రస్ట్ తరుపున బియ్యం,కూరగాయలు, నిత్యావసరాలను అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ట్రస్ట్ తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యం చెప్పి నిరుపేద కుటుంబాలకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు ఒర్రె కుమారస్వామి,పిట్టల శ్రీనివాస్,మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### హరిత సౌభాగ్యం (కార్బన్ క్రెడిట్)

### ఆత్మకూరు ప్రత్యేక అధికారి ఎంపీడీవో ఎం శ్రీనివాసరెడ్డి





ఆత్మకూరు జులై 15, మేజర్ న్యూస్ (సూర్య):మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో మండల పరిధిలోని వివిధ శాఖల నుండి ఉద్యోగులు మరియు గ్రామస్తుల ను ఉద్దేశించి హరిత సౌభాగ్యం (కార్బన్ క్రెడిట్ )గురించి ఎంపీడీవో ఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇంతకుముందు ఉన్న మొక్కలు ఎన్ని? ప్రస్తుతం నాటిన మొక్కలు ఎన్ని? నాటవలసిన మొక్కలు గురించి వివరించారు. ఈ మీటింగ్ నుండి బయలుదేరి మొక్కలు నాటే విధానం గురించి ఏపీవో రాజిరెడ్డి, ఎంపీఓ విమల, పంచాయతీ కార్యదర్శి శ్వేత మొదలగు టీం గా ఏర్పడి జడ్పిహెచ్ఎస్ మండల విద్యా వనరుల కార్యాలయం గ్రౌండ్ సర్వే చేసి మొక్కలు నాటడం వాటిని సంరక్షించే విధానం గురించి చర్చించారు.

# పాలకుర్తి రిజర్వాయర్ పనులను ప్రారంభించి పూర్తి చేయాలి



### దేవాదుల నీటితో చెరువులు నింపాలి

### రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రాపర్తి సోమయ్య

పాలకుర్తి జూలై 15 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి రిజర్వాయర్ అసంపూర్తి పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేసి దేవాదుల నీటితో చెరువులు కుంటలు నింపాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రాపర్తి సోమయ్య అన్నారు.మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న పాలకుర్తి రిజర్వాయర్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి రిజర్వాయర్ పనులు పూర్తి కాకపోవడం వల్లనే రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ పేరుతో పాలకుర్తి చెరువు కట్టను తొలగించడంతో 400 ఎకరాల్లో రైతులు పంటలను సాగు చేసుకోవడం లేదని,దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేసి సుమారుగా 7500 ఎకరాలకు సాగునీరు అందించాలని వారు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఈసారి ముందస్తు వానలు అధిక వర్షపాతం నమోదు అవుతుందని వాతావరణ శాఖ సూచనలతో రైతాంగం రోహిణి మూరఔశిర కార్తిలోనే పెద్ద ఎత్తున పత్తి విత్తనాలు నాటగ వర్షాలు కురువక అవి మొలకెత్తక ఒక్కో రైతు రూపాయలు ఐదువేల నుంచి పదివేల వరకు నష్టపోయారు అన్నారు. తర్వాత కురిసిన వర్షాలతో మరోసారి నాటిన విత్తనాలు మొలకెత్తిన ప్రస్తుత వర్షాభావ కారణంగా ఎండిపోతున్నాయని, నాట్లు వేసేందుకు పోసుకున్న నారుమడులు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు, భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండిపోతుండడంతో ప్రభుత్వం వెంటనే చెరువుల్లోకి దేవాదుల నీటిని వదిలి రైతులను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, ఏవో ఐ రాష్ట్ర నాయకులు సోమా అశోక్ బాబు, మాసంపల్లి నాగయ్య, రైతు సంఘం మండల కన్వీనర్ బెల్లి సంపత్, బచ్చు శ్రీలత, బెల్లి వెంకన్న, మల్పరాజు నరేష్, ఈర్ల శ్రీను, కొంతం అంజన్న, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి





పాలకుర్తి జూలై 15 మేజర్ న్యూస్ (సూర్య)ఇల్లు అన్నది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ప్రధానమైన అవసరం. ఇది కేవలం గృహం కాదు, ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవాన్ని తీసుకొచ్చే ఆశ్రయం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ పథకాల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి,మండల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపికైన నిరుపేద కుటుంబాలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రభుత్వ మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా, ప్రజా ఉద్దేశ్యానికి అనుగుణంగా సాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గారి దిశానిర్దేశంలో నిరుపేద కుటుంబాలకు ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మళ్లీ ప్రారంభించింది. ఈరోజు మంజూరు అయిన పట్టాల వల్ల ఎంతోమంది కుటుంబాలకు ఆశా కిరణం కనిపించనుంది.అలాగే, లబ్ధిదారులు పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణంలో పారదర్శకత, నాణ్యత కచ్చితంగా పాటించాలన్నారు. ఇది ఒక చారిత్రక దశగా చెప్పవచ్చు. ప్రభుత్వ నిధులు నిజంగా అర్హులైన వారికి చేరేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి లబ్ధిదారుడూ తమ హక్కుగా మంజూరైన ఇల్లు నిర్మించుకునే వరకు అధికారులు పర్యవేక్షణ కొనసాగిస్తారు.లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం కనిపించగా, తమ జీవితంలో కొత్త దశకు ఇది నాంది అని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరాగాని కుమారస్వామి, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్,జడ్పీ మాజీ కో ఆప్షన్ మహ్మద్ మదర్, పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మన్ వీరమనేని యాకాంతరావు,ఎండీ సలీం,బండిపల్లి మణెమ్మ, గాదెపాక భాస్కర్, పెనుగొండ రమేష్,గాదెపాక ఎల్లయ్య, లోనే శ్రీనివాస్, బానోత్ రమేష్,అనుముల అంజిరావు గ్రామస్థాయి మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా నాయకులు లబ్ధిదారులు హాజరయ్యారు.

సూర్య
బుధవారం 16 జూలై 2025

## బిసిల చైతన్యమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి: వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు



జనగామ జిల్లా ప్రతినిధి జూలై 15(సూర్య):-బిసిల చైతన్యమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి ఆవిర్భవించిందని సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అన్నారు.మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలోని గీతా నగర్ లోని ఓం సాయి ఫంక్షన్ హాల్ లో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమితి రాష్ట్ర కార్యదర్శి పన్నీరు సత్యనారాయణ అద్యక్షత వహించారు.ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా పని చేస్తూ బిసిల గుండెల్లో భావజాల వ్యాప్తి కోసం ఊరూరా ఇంటింటా ప్రతి బిసి కలుస్తామన్నారు.గ్రామస్థాయి నుండి బిసి ఉద్యమం నిర్మిస్తామని, ఇందులో భాగంగా ఆగస్టు 3న రాష్ట్రవ్యాప్తంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర నాయకులుగుణిగంటి చంద్రశేఖర్,వుల వెంకట్ యాదవ్, చుంచు శ్రీనివాస్ సెక్రటరీ బ్రహ్మం రజకశ్యామమూర్తి,ప్రకాష్, జిల్లా నాయకులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, జి.కృష్ణ,మంగళంపల్లి రాజు, ఆలేటి లింగం, గుణిగంటి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో రూ.50 వేలు విలువ చేసే ఎద్దు మృతి



దేవరుప్పుల జూలై 15 మేజర్ న్యూస్ (సూర్య):విద్యుత్ షాక్ తో ఓ ఎద్దు మృతి చెందిన ఘటన దేవరుప్పుల మండలంలోని పడమటి తండా గ్రామంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. పడమటి తండాకు చెందిన రైతు ఆంగోతు కాండియా తండ్రి చెందు గ్రామ శివారులో గల వ్యవసాయ క్షేత్రంలో మేత కోసం ఎద్దును వదిలాడు కాసేపటికి ఎద్దును గమనించి వెళ్లే చూసేసరికి ట్రాన్స్ ఫార్మర్ వద్ద తన ఎద్దు చనిపోయి ఉంది. తన ఎద్దు ట్రాన్స్ ఫార్మర్ తీగలు కిందికి ఉండడం వల్ల కరెంట్ షాక్ తో ఎద్దు మరణించినట్లు రైతు కండియా తెలిపాడు. సుమారు ఎద్దు విలువ రూ.50 వేల వరకు ఉంటుందని, గత సంవత్సరం కూడా కరెంట్ షాక్ తో తనకున్న రూ. 30 వేల విలువచేసే మేక కూడా చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ల వద్ద రక్షణగా కంచెలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం స్పందించి తనకు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

# నర్సరీ చట్టం నియమ నిబంధనలపై అవగాహన సదస్సు...






మహబూబాబాద్, జూలై.15. మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ రైతు వేదికలో మిరప, కూరగాయల నర్సరీదారులకు జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నర్సరీదారులు నియమ నిబంధనల ప్రకారం నర్సరీలను నిర్వహించాలని సూచించారు. నర్సరీలలో పలు మేలైన యాజమాన్య పద్ధతులు, సూచనలు,నర్సరీ నియమ నిబంధనలు పాటించాలన్నారు. రైతుల అంగీకారం తెలిపిన రకాలను, పేరు గాంచిన రకాలను, వ్యవసాయ శాఖ ద్వారా ఆమోదం పొందిన రకాల నారును పెంచాలని తెలిపారు. నర్సరీ చట్టం ప్రకారం నియమ నిబంధనలు పాటించాలని,ఆరుబయట (ఓపెన్ ఫీల్డ్స్ లో) నారును పెంచవద్దన్నారు.నర్సరి లైసెన్స్ లేకుండా నర్సరీ నుండి మిరప, కూరగాయలు మొదలైన నారు అమ్మవద్దు, కొనవద్దని సూచించారు. నర్సరీ నియమ నిబంధనలు పాటించని వారి పై,నకిలీ విత్తనాల నారు పోసిన వారి పై పిడి యాక్ట్ పెట్టి జరిమానా విధించి, జైలుకు కూడా పంపించబడుతుందన్నారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలాన్నారు. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న, ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారి ఏ. శ్రీనివాస్, , ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. బి. క్రాంతి కుమార్, కే.వి.కె. మల్యాల, డా. కె. నాగరాజు, హెడ్ సైంటిస్ట్, ఉద్యాన పరిశోధన కేంద్రం, మల్యాల, ఎన్. తిరుపతి రెడ్డి, మండల వ్యవసాయ అధికారి, ఉద్యాన అధికారులు ఎ. జె. శాంతిప్రియదర్శిని, ఆర్.శాంతి ప్రియ, బి.మానస, కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్. శ్రీనివాస రావు, వ్యవసాయ విస్తరణ అధికారులు సాయి ప్రకాష్, పున్నమి, నర్సరీదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి జూలై 15 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, గ్రామీణ ప్రాంతాల్లో తరచూ ఏర్పడుతున్న లో-వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సాగునీటి కోసం రైతులకు అవసరమైన సమయాల్లో విద్యుత్ అందుబాటులో ఉండేలా షెడ్యూల్ పాటించాలన్నారు.విడియుత్ లైన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఓవర్ లోడెడ్ ఫీడర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వంతో కలిసి తాను కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.అలాగే, ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించేలా కింది స్థాయి అధికారుల పనితీరుపైనా సమీక్షించారు. ప్రజలతో సానుకూలంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదుకూ త్వరితగతిన స్పందించాలని సూచించారు.ఈ సమావేశంలో డీఈ డి రాంబాబు,ఏడీ శ్రీనివాస్, ఏఈ రణధీర్, సబ్ ఇంజనీర్లు రాకేష్, రాంబాబు, రామకృష్ణ అధికారులు, విద్యుత్ విభాగ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 16 జూలై 2025

## డాక్టర్ ప్రత్యూష కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు



హసన్పర్తి, జులై 15, మేజర్ న్యూస్ (సూర్య).గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హసన్పర్తి ప్రాంతానికి చెందిన డాక్టర్ ప్రత్యూష తన నివాసంలో ఆత్మహత్య చేసుకుంది. మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, అర్బన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కే.ఆర్ దిలీప్ రాజ్ నివాసానికి వెళ్లి ప్రత్యూష చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



అనంతరం ఎమ్మెల్యే నాగరాజు డాక్టర్ ప్రత్యూష ఆత్మహత్యకు గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. తప్పు చేసిన వారి శిక్షించే వరకు చట్టరీత్యా అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చి, మనోధైర్యం కల్పించారు.ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సింహాగర్జన కదిలి వెళ్లిన పాలకుర్తి మండల బి ఆర్ యస్,బీసీపీఎఫ్ నాయకులు





పాలకుర్తి జూలై 15 మేజర్ న్యూస్ (సూర్య)కాంగ్రెస్ పభుత్వం మళ్లీ బీసీ లను మోసం చేసేందుకు సిద్ధమవుతోందని బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డిలు అన్నారు. మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద బీసీలకు '42 శాతం' రిజర్వేషన్లకు మద్దతుగా బీసీపీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సింహగర్జనకుపాలకుర్తి మండల నాయకులు మరియు బీసీపీఎఫ్ నాయకులు తరలి వెళ్లారు. అనంతరం మహాధర్నా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తమకి ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందేనని ప్రభుత్వాన్ని బీసీలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి లో ఇచ్చిన హామీలను నిలుపుకోవాలి, స్వతంత్రం సిద్ధించి 80 ఏళ్ల సమీపిస్తున్న కూడా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం లభించకపోవడం బాధాకరమని,కాంగ్రెస్ పాలనలో బీసీలు అన్ని రంగాల్లో అన్యాయానికి గురవుతున్నారు.కులగరణ తప్పులు తడకగా ఉందని గొంతు ఎత్తి నిరసన వ్యక్తం చేసిన పాలకులు పట్టించుకోలేదు.రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానించి పంపిన బిల్లు ఇప్పటికే రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది.ఇప్పుడు తిరిగి ఆర్డినెన్స్ అనడా అర్థం లేనిదని అన్నారు. రిజర్వేషన్లకు పార్లమెంట్ ద్వారా చట్ట బద్ధత కల్పించిన తర్వాతనే దానికి సంస్థల ఎన్నికలకు పోవాలి.బీసీల బిల్లు గురించి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానం కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచాలి, బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెడితే కెసిఆర్ మార్గదర్శనంలో బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతుని ఇస్తుందని వారన్నారు. తరలి వెళ్లిన వారిలో పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారు పోతుల వేణు,పార్టీ మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కత్తి సైదులు,చింతకింది ఉపేందర్,కోలా నారాయణ,ఇంతల కృష్ణ మూర్తి,పసులది వెంకట్,కాషాబోయిన సాయి ఉన్నారు.

### కొత్తకొండ వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు



భీమదేవరపల్లి, జూలై 15(మేజర్ న్యూస్ సూర్య):ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. మూడు నెలల హుండీ ఆదాయం రూ.5,73,374 వచ్చినట్లు ఈవో కిషన్ రావు తెలిపారు. భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకల రూపంలో వచ్చిన ఆదాయంగా పేర్కొన్నారు. దేవదాయశాఖ ఇన్స్పెక్టర్ సంజీవరెడ్డి పర్యవేక్షణలో లెక్కింపును నిర్వహించారు. ఈ మొత్తాన్ని స్థానిక కొత్తకొండ యూనియన్ బ్యాంకులో జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పిడిశెట్టి కనకయ్య, పూదరి రవీందర్, సదానందం, శ్రీనివాస్, అర్చకులు రాజయ్య, రాంబాబు, శ్రీకాంత్, సందీప్, ఆలయ సిబ్బంది రవీందర్, నారాయణరావు, శ్రీధర్, అనూష, రాజు, భక్తులు పాల్గొన్నారు.

### కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నర్సంపేట జూలై 15 మేజర్ (న్యూస్ )సూర్య పట్టణానికి చెందిన కొల్లూరి రాజు, భరత్ తండ్రి కొల్లూరి లక్ష్మణ్ అనారోగ్యం తో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, 14 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, శ్రీరామోజు మురళి, డిష్ బాబా, కొల్లూరి రాజు(పెద్ద), కోమండ్ల గణేష్, కొండోజు చరణ్, కొండోజు కార్తీక్, కర్ణాకర్( కొత్తిమీర), పైండ్ల రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

### ఘనంగా ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం



భీమదేవరపల్లి, జూలై 15(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ లో సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రాయింగ్ పోటీ, రాంప్ వాక్ ఇతర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో అందిస్తున్న వృత్తి విద్య బ్యూటీ, వెల్నెస్, టూరిజం, హాస్పిటాలిటీ తదితర నైపుణ్యాలలో శిక్షణ పొందుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి రెహమాన్ తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఇందులో వృత్తి విద్యా ఉపాధ్యాయులు సందీప్, సంధ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ బాలికల హాస్టల్ కు శంకరయ్య జ్ఞాపకార్థం వాటర్ ఫిల్టర్ బహూకరణ



శాయంపేట,జూలై 15, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల బాలికల హాస్టల్ కు శాయంపేట గ్రామానికి చెందిన కీ "శే" బాసని శంకరయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు బాసని వినయ భూషణ్, శైలేష్ కుమారులు వాటర్ ఫిల్టర్ ను బహుకరించారు. ఈ సందర్భంగా వాటర్ ఫిల్టర్ ను శంకరయ్య సోదరుడు అయినటువంటి బాసని సుబ్రహ్మణ్యం మంగళవారం మంగళవారం రోజున హాస్టల్ కు వెళ్లి 25వేల రూపాయల విలువ గల వాటర్ ఫిల్టర్ ను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుష్మ కు అందజేసి ఫిట్టింగ్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల బాలికల హాస్టల్లో చదువుతున్న బాలికలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలని, దానికోసం బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వాటర్ ఫిల్టర్ ను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హాస్టల్లో చదువుకుంటున్న బాలికలు వారి హాస్టల్ కు వాటర్ ఫిల్టర్ అందించినటువంటి దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి, హాస్టల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సాహంగా పి.ఆర్.టి.యు సభ్యత్వ నమోదు కార్యక్రమం



దేవరుప్పుల జూలై 15 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పి.ఆర్.టి.యు టి.ఎస్) దేవరుప్పుల మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు అంబటి అంజయ్య తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి పాల్గొని మాట్లాడారు. మొదటగా మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు ప్రారంభించి అనంతరం మండలంలోని అన్ని పాఠశాలలో ఉత్సాహంగా పూర్తి చేశామన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో నూకల ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని హక్కులతో పాటు విధులు సక్రమంగా నిర్వహించాలని పి ఆర్ టి యు సంఘం ఉపాధ్యాయుల శ్రేయస్సు కొరకు పని చేస్తుందని ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డిఏలు బకాయి పడిన బిల్లుల చెల్లింపు నూతన పిఆర్సి కొరకు తగు కార్యాచరణతో ముందుకెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు దోసపాటి శ్రీనివాస్ పసునూరి సోమరాజు లక్ష్మణ్ రావు కిరణ్ కుమార్ భీమా తదితరులు పాల్గొన్నారు.

### హసన్పర్తి 66వ డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య రక్షణ కిట్ల పంపిణీ






హసన్పర్తి, జులై 15, మేజర్ న్యూస్ (సూర్య). 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మంగళవారం హసన్పర్తి 66వ డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికులకు మహానగర పాలక సంస్థ అందిస్తున్న ఆరోగ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ భాషానాయక్,జవాన్లు, స్థానిక పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. కార్మికుల సేవలను గౌరవిస్తూ,ఆరోగ్య భద్రత పరిరక్షణకు ఈ కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ.."పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న కార్మికులు నిజమైన యోధులు. వారి ఆరోగ్యం మనందరి బాధ్యత." వారు ఆరోగ్యంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉండగలమని తెలిపారు.

## మండుతున్న ఎండలు వాడిపోతున్న మొక్కలు

**వర్షాలు లేక చెరువులో బావుల్లో**

**సాగునీరు లేక రైతులు ఇబ్బంది**

**వర్షాలు కురవాలని కప్పతల్లి పూజలు ఆటలు**

నడికుడ జూలై 15 మేజర్ న్యూ సూర్య హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని వివిధ గ్రామాల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు వరి నారుమల్లు మిరప నారుమల్లు పత్తి పంట ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత గత కొద్దిరోజులుగా మండలంలో వర్షాలు పడకపోవడంతో వరుణ దేవుని ప్రార్థిస్తూ కప్పతల్లి ఆట ఆడుతూ పూజలు చేస్తున్నారు. వర్షాలు కురువక పోవడంతో చెరువులలోకి సాగునీరు రాకపోవడం వ్యవసాయ బావులలో నీరు లేక పోవడంతో ఏమి చేయలేని పరిస్థితి ఉందని తెలిపారు. ఎండ వేడిమిని తట్టుకునేందుకు కొందరు రైతులు పవర్ ప్రేయరు పంపుల లో నీరు పోసి పంటల చెట్ల వద్ద పిచికారి చేస్తున్నారు. వ్యవసాయం చేసే రైతులతోపాటు వ్యవసాయ కూలీలు సైతం ఇబ్బంది పడుతున్నారు. వ్యవసాయం చేస్తూ మొక్కల్లో కలుపు మొక్కలు



పెరిగినప్పటికీ వాటిని తీసేందుకు అవసరమైన పరిస్థితులు కానరాకపోవడంతో వ్యవసాయ కూలీలను ఏ రైతులు పనికి పిలవడం లేదు. దాంతో వ్యవసాయ కూలీలు పనులు లేక తిండికి కనీస అవసరాలకు ఇబ్బందికర పరిస్థితులు కనిపిస్తున్నాయి.

## ఎమ్మెల్సీ రవీందర్ రావు ను కలిసిన గౌడ సంఘం నాయకులు...



మహబూబాబాద్ జులై 15 మేజర్ న్యూస్ (సూర్య)ఇటీవల చైనా పర్యటన ముగించుకుని మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ను మహబూబాబాద్ జిల్లా గౌడ సంఘం నాయకులు మంగళవారం ఆయన నివాసంలో కలిసి విజయవంతంగా విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన శుభ సందర్భంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, జిల్లాలోని గౌడ సంఘాల ప్రధాన సలహాదారు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు, గౌడసంఘం జిల్లాఅధ్యక్షుడు జెర్రిపోతుల వెంకన్నగౌడ్, విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కోశాధికారి, గోపా రాష్ట్ర నాయకులు బిక్కి వెంకటేశ్వర్లు, గౌడసంఘాల నాయకులు వెంకన్న గౌడ్, పెద్ది వెంకన్నగౌడ్, వీరేందర్ గౌడ్, గందశిరి వేణు, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నరు

## చోరీకి యత్నం.. భయంతో కేకలు వేసిన మహిళ... చోరీకి వచ్చిన వ్యక్తి పరార్...

కేసముద్రం,జూలై 15: ఓ వ్యక్తి నిద్రిస్తున్న మహిళ ఇంట్లో దూరి చోరీకి యత్నించగా గమనించిన ఇంటి యజమానురాలు భయంతో కేకలు వేయడంతో చోరీకి వచ్చిన వ్యక్తి పరారైన సంఘటన కేసముద్రం మున్సిపాలిటి పరిధిలోని కిష్టాపురం లో మంగళవారం తెల్లవారు జామున చోటుచేసు కుంది. బాధితురాలు కరీమ చేసిన ఫిర్యాదు మేరకు,ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం తెల్లవారుజామున సుమారు 2.30 గంటల సమయంలో కేసముద్రం స్టేషన్ కిష్టాపురం కు చెందిన షేక్ కరీమ అనే వితంతువు తన ఇద్దరు పిల్లలు,వాళ్ళ అమ్మతో ఇంట్లో నిద్రిస్తుండగా ఇంటికన్నె గ్రామానికి చెందిన బెజ్జం వెంకటేష్ అనే వ్యక్తి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి దొంగతనం చేయడానికి గమనించిన కరీమా భయంతో కేకలు వేసింది. దీంతో అతను కరీమ ను అడ్డుకొని ఆమెపై దౌర్జన్యం చేస్తూ భయ భ్రాంతులకు గురి చేస్తుండగా కరీమ వాళ్ల అమ్మ లేచి చూసింది. తల్లి కూతురు గట్టిగా కేకలు వేయడంతో చుట్టుప్రక్కల వారు అక్కడికి చేరుకాగా వారిని గమనించిన వెంకటేష్ అక్కడి నుండి పరారయ్యాడని,కరీమ పోలీస్ స్టేషన్ కు వచ్చి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



శాయంపేట, జులై 15, మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట మండల కేంద్రంలోని 1999-2000 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన తమ తోటి స్నేహితుడు నాలికె భిక్షపతి తండ్రి నాలికె నర్సయ్య అనారోగ్య కారణాల వలన మృతి చెందగా తమ తోటి స్నేహితులు 11,000/- రూపాయలను ఖర్చుల నిమిత్తం మంగళవారం నరసయ్య కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో కందగట్ల సంతోష్,మార్త సుమన్,బాసని రవి, పోలబోయిన రాజేందర్, మాదారపు సూర్యప్రకాష్, %వీణ% అంకుశావళి, బాసని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ బీసీల మహాధర్నా






## బబ్బూరి నేతృత్వంలో బీసీ ధర్నాకు తరలిన బీఆర్ఎస్ బీసీ నేతలు

దేవరుప్పుల జూలై 15 మేజర్ న్యూస్ (సూర్య):మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేశాల మేరకు బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ నేతృత్వంలో మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ బీసీ సెల్ మండల అధ్యక్షులు మేకల సంపత్ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలం నుండి మంగళవారం దాదాపు100 మందికి పైగా బీసీ నేతలు హైద్రాబాద్ ఇందిరపార్కు వేదికగా బీసీ కులాలకు జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పించి రాజ్యాంగ బద్ధంగా చట్ట సభలో ప్రవేశపెట్టాలని కోరుతూ తలపెట్టిన ఛలో బీసీల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి భారీగా తరలిన బీఆర్ఎస్ బీసీ నేతలు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య మండలం ముఖ్య నాయకులు ఏల సుందర్ అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు కోతి ప్రవీణ్ వంగ అర్జున్ ఆలకుంట్ల యాదగిరి రెడ్డిరాజుల రమేష్ బొనగిరి యాకస్వామి పాము మోహన్ తోటకురి కిష్టయ్య దశరథ మహమ్మద్ ఖాసిం పైండ్ల రవి తాటిపెల్లి మహేష్ బండారు రాములు మేకపోతుల నరసింహ శీల తిరుమలేశ్ భాషిపెల్లి యాకయ్య కాంటూరి సత్యం మేకల యాదగిరి వర్రె మధు వీరాచారి బస్వ సోమనర్సయ్య వెంకన్న కాడబోయిన యాదగిరి జనగామ సంతోష్ లోడంగి వెంకటేష్ చిలుకాని రాజు ఉడుత రాజు కుమార్ దరగాని క్రిష్ణ నలుగూరి పరుశరాములు ఎలకాంటి శోభన్ కుక్కల రమేష్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం...






## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా...

మహబూబాబాద్ జులై 15 మేజర్ న్యూస్ (సూర్య)పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రిఎంబర్స్ మెంట్ విడుదల చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్ద దించుతామని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధులు అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్ చేస్తూ మంగళవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందల మంది విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఏ ఓ పవన్ కుమార్ కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నేతలకు పోలీసుల మధ్య స్వల్ప తోపులాట జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నిక్షిప్త, జిల్లా నాయకులు గుండ్ల రాకేష్, కొలిపాక వీరేందర్, పెద్దపులి బాసు, ఉదయ్, పవన్, మహేష్ ,వరుణ్ ,వంశీ ,యాకన్న,తదితరులు పాల్గొన్నారు.